


# విజయభాను





విశాఖపట్నం, శనివారం 02-12-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 79 పేజీలు : 8 వెల : 1 రూపాయి


# నిరుద్యోగ భృతిపై ప్రకటన?

**ఏపీ కేబినెట్ తీసుకున్న కీలక నిర్ణయాలివే ● మంజునాథ కమిషన్‌పై నివేదిక**

**ఏపీ సీఎం చంద్రబాబు**

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం శుక్రవారం అమరావతిలో ప్రారంభమైంది. ఈ సమావేశంలో ప్రధానంగా కాపులను బీసీల్లో చేర్చేందుకు ఏర్పాటు చేసిన మంజునాథ కమిషన్ నివేదికపై చర్చించనున్నారు. దీనిపై శుక్రవారం ఉదయం జరిగిన టీడీఎల్పీ సమావేశంలోనే చంద్రబాబు చర్చించారు. దీంతోపాటు నిరుద్యోగ భృతిపై కూడా చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ఈ రెండు అంశాల గురించి శనివారం అసెంబ్లీలో ప్రకటన చేసే అవకాశం ఉన్నట్టు విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. తాము అధికారంలోకి వస్తే యువతకు నిరుద్యోగ భృతి అందజేస్తామని 2014 ఎన్నికల సందర్భంగా చంద్రబాబు హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు కావస్తున్నా దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

అయితే ఇందుకోసం ఓ మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటుచేశారు. 18 నుంచి 35 ఏళ్ల మధ్య ఉన్న నిరుద్యోగులకు రూ.1500 మేర భృతి ఇవ్వాలని ఈ కేబినెట్ సబ్-కమిటీ సిఫారసు చేసిన విషయం తెలిసిందే. అయితే, ఎవరిని నిరుద్యోగులుగా పరిగణించాలనే దానిపై ఈ మంత్రివర్గంలో విధివిధానాలు ఖరారు చేయనున్నారు. నిరుద్యోగ భృతిపై విధానాలు ఈ భేటీలో ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. మరోవైపు వాల్మీకి, బోయలను ఎస్టీల్లో చేర్చాలని సత్యపాల్ తరువాయి 2లో



# ప్రపంచ ముప్పు ఉ.కొరియా

**భారత్ సాయం కోరిన అమెరికా**

**అణుక్షిపణుల ప్రయోగాలను అడ్డుకోండి**

**అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్**



వాషింగ్టన్: ఉత్తర కొరియా ప్రపంచ ముప్పుగా పరిణమించిందని ఆ దేశంపై ఒత్తిడి చేసేందుకు తరువాయి 2లో

## నేను నేనుగానే ఆడతా



మైదానంలో ఆడు తున్నప్పుడు నేను ఎవరినీ అనుక రించను. నేను నేనుగానే ఆడతా. వార్త 2లో

## మతాచారాలపై రాజకీయం చేయొద్దు

దిల్లీ: కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ సోమ్‌నాథ్ ఆలయాన్ని సందర్శించడంపై రేకెత్తిన వివాదంపై ఎట్టకేలకు ఆయన స్పందించారు. తమ కుటుంబమంతా శివభక్తులమని అని చెప్పిన రాహుల్.. మతాచారాలపై రాజకీయాలు చేయొద్దని హితవు పలికారు.

మా నానమ్మ (దివంగత ప్రధాని ఇందిరాగాంధీ), మా తరువాయి 2లో



## దక్షిణ కొరియా పర్యటనకు చంద్రబాబు

అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 4, 5, 6 తేదీల్లో దక్షిణ కొరియా పర్యటనకు వెళ్తున్నట్లు ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్ తెలిపారు. పర్యటనలో భాగంగా సియోల్, బూసాన్ నగరాల్లో ఆయన పర్యటిస్తారని అన్నారు. సియోల్‌లో కియా మోటార్స్ హెడ్ క్వార్టర్స్‌ను ఆయన సందర్శిస్తారని అన్నారు. కాగా కృష్ణపట్నం తరువాయి 2లో



## పోలవరంపై ఎంపీ కంభంపాటి వ్యాఖ్యలు



కర్నూలు: ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టుపై గురువారం నుంచి పెద్ద రగడే జరుగుతోంది. కేంద్రం నుంచి వచ్చిన లేఖతో సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహానికి లోనయ్యారు. కేంద్రమే ప్రాజెక్టు నిర్మిస్తామంటే తక్షణమే నమస్కారం పెట్టి వదిలేస్తామని సీఎం సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు ఒక్కొక్కరుగా స్పందిస్తున్నారు.

తాజాగా ఎంపీ కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి బీజేపీ కట్టుబడి ఉందని మరోసారి స్పష్టం చేశారు.

ఏపీని అన్ని విధాలా అభివృద్ధి చేయాలన్నదే కేంద్రం ఆకాంక్ష అని ఆయన చెప్పుకొచ్చారు. కేంద్రం నుంచి ఏపీకి సామరస్యంగానే నిధులు రాబట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తామని కంభంపాటి తెలిపారు.

విభజన చట్టంలోని అన్ని హామీలు అమలయ్యేలా కేంద్రం చూస్తుందని ఈ విషయమై త్వరలోనే ఏపీ బీజేపీ నేతలమంతా కలిసి ఢిల్లీకి వెళతామని హరిబాబు చెప్పారు.


## పెనుతుపానుగా మారిన ఓఖి

**తమిళనాడు, కేరళకు అతిభారీ వర్ష సూచన**

**గంటకు 110 కి.మీ. వేగంతో పెనుగాలులు**

**అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వాలు**

చెన్నై: ఆగ్నేయ అరేబియా సముద్రంలో కొనసాగుతున్న ఓఖి తుపాను పెనుతుపానుగా మారినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఇది ప్రస్తుతం మినికాయ్ తరువాయి 2లో



## 46 వేల భారతీయులకు అమెరికా పౌరసత్వం

ముంబయి: దాదాపు 46,100 మంది భారతీయులకు అమెరికా శాశ్వత పౌరసత్వం లభించినట్లు యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌లాండ్ తరువాయి 2లో




# ప్రత్యేక హోదాలా ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామన్నారు

**అందుకే ఒప్పుకున్నా**

**కేంద్రం లేఖపై స్పందించిన చంద్రబాబు**

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఇచ్చింది రూ.2,500 కోట్లు మాత్రమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఏపీ శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన తర్వాత కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు, జరిగిన అభివృద్ధిపై వివరించారు. 13వ షెడ్యూల్‌లోని 9 సంస్థలు వచ్చాయి, మరికొన్ని రావాల్సి ఉందని తెలిపారు. నిన్న నీట్‌ను ప్రారంభించాం.. ఎస్ఆర్ఎంకు భూములు కేటాయించామని వివరించారు. సెంట్రల్, గిరిజన వర్సిటీలు రావాల్సి ఉన్నాయి... భూమి అడిగితే ఒక్క నిమిషం ఆలోచించకుండా కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు.

పోలవరం ప్రాజెక్టు పనులు ఆపాలన్న కేంద్రం లేఖపై చంద్రబాబు స్పందించారు. గడ్కరీతో మాట్లాడేందుకు ప్రయత్నించా. ఆయన లండన్‌లో ఉన్నారు, రాగానే మాట్లాడతానని చెప్పారు. పోలవరం కోసం ఇంకా 60వేల ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉంది. 98వేల గిరిజన కుటుంబాలు ఉన్నాయి. భూ సేకరణ అంచనాల వ్యయం 32వేల తరువాయి 2లో




## టేకిట్ ఈజీ



**పోలవరాన్ని కేంద్రం ఆపేయాల్సిందిగా ఆదేశాలివ్వడంతో బాబుకు ఏంచేయాలో పాలుపోవట్లేదు!!**

# యూపీలో భాజపా జయకేతనం



లఖ్‌నవూ: ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఎదురైన తొలి సవాలులో యోగి ఆదిత్యనాథ్ భారీ విజయం సాధించారు. యూపీ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపా భారీ విజయం దిశగా సాగుతోంది. యూపీలో ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. మొత్తం మూడు విడతల్లో నవంబర్ 22, 26, 29న ఈ ఎన్నికల పోలింగ్ జరగగా.. శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టారు. 652 పురపాలక స్థానాల్లో 16 మేయర్, 198 నగరపాలిక పరిషత్‌లు, 438 నగర పంచాయతీలు ఉన్నాయి. కాగా.. 16 మేయర్ సీట్లలో 14 స్థానాల్లో భాజపా విజయం సాధించింది. కీలకమైన వారణాసి, అయోధ్య, లఖ్‌నవూ సహా గోరఖ్‌పూర్, ఘజియాబాద్, తరువాయి 2లో

# యువత హెచ్ఐవికి గురికాకుండా అవగాహన కల్పించాలి




ఆలమూరు : ప్రజలు మరీ ముఖ్యంగా యువత హెచ్ఐవి వ్యాధికి గురికాకుండా అవగాహన కల్పించవలసిన బాధ్యత అందరిపై వుందని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారులు డా॥ వి.ఉమ, డా॥ జి.ఎస్.ఎస్.కె. శైలజ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రమ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆలమూరు ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డా॥ ఉమ, శైలజలు మాట్లాడుతూ హెఐవి బారిన పడినవారిని ప్రేమతో ఆదరించాలని, వారికి ప్రభుత్వం అందించే ఉచిత మందులు అందించే విధంగా కృషిచేయాలని అన్నారు. హెచ్ఐవి / ఎయిడ్స్ రహిత మండలంగా తీర్చిదిద్దే బాధ్యత మనందరిపై వుందని వారు అన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఎయిడ్స్ అంటువ్యాధి కాదు - అంటించుకునే వ్యాధి అని, ఎయిడ్స్ రోగులను ప్రేమిద్దాం, ఎయిడ్స్‌ను నిర్మూలిద్దాం అనే నినాదాలతో ర్యాలీని నిర్వహించి మానవహారంగా ఏర్పడ్డారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి సూపర్‌వైజర్ బి.నరసింహారావు, ఎ.ఎన్.ఎమ్.లు, ఆశవర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు, శ్రమటీమ్ సభ్యులు జి.వి.ఎ. దుర్గాదేవి, బి.నాగేశ్వరి, వై.రమణయ్య, వి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాదయాత్రతో నిద్రలేచిన బాబు



రావులపాలెం : మూడున్నరేళ్ళుగా ప్రజా సంక్షేమం మరచి గాఢ నిద్రలో ఉన్న చంద్రబాబు వైఎస్సార్సీపి అధినేత జగన్ చేపట్టిన ప్రజా సంకల్ప యాత్రతో మేల్కొని గతంలో ఇండ్లు నిర్మించుకున్న వార్కి ఋణాలు ఇచ్చేందుకు దరఖాస్తు తీసుకొనుటకు ప్రతిపక్షంగా వైఎస్సార్సీపి సాధించిన మొదటి విజయంగా చిర్ల పేర్కొన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతిపక్షంగా వైఎస్సార్సీపి ఒత్తిడి చేయడంతో దరఖాస్తు ప్రక్రియ ప్రారంభించి 2 లక్షలు ఋణంగా ఇవ్వాలని డిమాండు చేసారు. ఉన్నది కాపాడుకొనుట కోసం ఇంటింటికి టిడిపి కార్యక్రమం చేపట్టారని ముందుగా రేషను షాపుల్లో బియ్యం ఒక్కటే ఇస్తున్నారని మిగతా 8 సరుకులు ఇవ్వడంలేదని సామాన్యులకు ఏవిధమైన సరుకులు అందడం లేదని సంక్షేమ పథకాలు పార్టీ కండువా కప్పుకునే వారికే ఇస్తున్నారన్నారు. పోలవరం ప్రాజెక్టు పరిధిలో టిడిపి చేస్తున్న అవినీతితో మిత్రపక్షమైన బిజెపి సైతం చంద్రబాబును నమ్మడంలేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిపి కోట చెల్లయ్య, జెడ్‌పిటిసి సాకా ప్రసన్నకుమార్, వైస్ ఎమ్‌పిపి దండు వెంకట సుబ్రహ్మణ్య వర్మ, గొల్లపల్లి డేవిడ్‌రాజు, కర్రి నాగిరెడ్డి, గొలుగూరి మునిరెడ్డి, ముత్యాల వీరభద్రరావు, దొమ్మేటి అర్జునరావు, కనుమూరి శ్రీనివాసరాజు, తమ్మన శ్రీను, బొక్కా వెంకటలక్ష్మి, బొక్కా ప్రసాద్, అప్పారి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా స్ఫూర్తితో మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- మేజిస్ట్రేట్ సుబ్బారావు**




ఆలమూరు : భారతరత్న మదర్ థెరిస్సాను స్ఫూర్తిదాయకంగా తీసుకొని మెరుగైన వైద్యసేవలను అందించాలని, ఎయిడ్స్‌రోగుల పట్ల జాలి, ప్రేమ చూపించి వారి ఆరోగ్యశైలి మార్పు చెందేలా వైద్య సేవలు అందించాలని మండల లీగల్ సర్వీస్ కమిటీ ఛైర్మన్ కమ్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎమ్.సుబ్బారావు పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో శుక్రవారం అంతర్జాతీయ ఎయిడ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మేజిస్ట్రేట్ సుబ్బారావు మాట్లాడుతూ పలు చట్టాలపై వివరణ యిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా॥ వి.ఉమ, డా॥ జి.యస్.యస్.కె.శైలజ, న్యాయవాదులు వేమగిరి నరసింహమూర్తి, కె.ఎమ్.కృష్ణబాబు, వైద్య సిబ్బంది, ఎ.ఎన్.ఎమ్.లు, శ్రమ స్వచ్ఛంద సేవాసంస్థ టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేను నేనుగా ఆడతాను

**మిస్ వరల్డ్ అడిగిన ప్రశ్నకు కోహ్లీ సమాధానం**



న్యూఢిల్లీ: భారత క్రికెట్ సంచలనం విరాట్ కోహ్లీ... అంతర్జాతీయ క్రికెట్లోకి అడుగుపెట్టి దశాబ్దం కాస్తున్నా, అద్భుత రికార్డులతో దూసుకెళ్తున్న యువ సునామీ... ఎంతోమంది అభిమానులు, ఫాలోవర్లు స్ఫూర్తినిస్తున్న ఈ టీమిండియా కెప్టెన్‌కు... మరో యూత్ ఐకాన్ నుంచి ఓ ప్రత్యేకమైన ప్రశ్న ఎదురైంది. ఓ అవార్డుల కార్యక్రమం సందర్భంగా ప్రపంచ సుందరి మానుషి చిల్లార్ కోహ్లీతో కలిసి వేదిక పంచుకుంది. ఈ సందర్భంగా ఆమె కోహ్లీతో మాట్లాడుతూ... ఇవాళ మీరు ప్రపంచంలోనే ఉత్తర బ్యాట్స్‌మన్... పిల్లలకు, ప్రత్యేకించి క్రికెట్ ప్రపంచంలో ఉన్నవారికి మీరిచ్చే సందేశం ఏమిటి?.. అని అడిగింది. అందుకు కోహ్లీ స్పందిస్తూ... మైదానంలో మీరు ఎప్పుడు ఏమి చేసినా మీ ఆట మీరు ఆడండి... యదార్థంగా, హృదయపూర్వకంగా మిమ్మల్ని మీరు కనబర్చుకోండి. లేకపోతే.. ప్రజలు మిమ్మల్ని నటిస్తున్నట్టు అనుమానిస్తారు. ఒక్కసారి వాళ్లకు అలాంటి సందేహం వస్తే... ఇక వాళ్లు మిమ్మల్ని ఎప్పటికీ కనెక్ట్ కాలేరు. ఎప్పుడూ నేను నేనుగానే ఉన్నాను. నేను ఎలా ఉన్నాను... ఎలా ఆడుతున్నాను అని అందరూ రకరకాలుగా సతమతమవుతుంటారు... కానీ నేనెప్పుడూ అలా ఆలోచించలేదు... అని పేర్కొన్నాడు.

### అంగన్‌వాడీ కేంద్రాలకు వంట సామాగ్రి పంపిణీ

రావులపాలెం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అన్న అమృత హస్తం పథకంలో భాగంగా రావులపాలెం, రావులపాడు అంగన్ వాడీ కేంద్రాలకు 5వేలు విలువ గల వంట సామాగ్రిని అందించారు. పంచాయితీ రాజ్ రూరల్ డవలప్‌మెంటు ఉత్తర్వుల మేరకు రావులపాలెంలో 10 అంగన్‌వాడీ సెంటర్లకు రావులపాడులో 5 సెంటర్లకు వంట సామాగ్రి ఆయా సర్పంచ్‌ల చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పోతుమూడి విజయలక్ష్మి, నెక్కంటి వెంకన్న, అంగన్‌వాడీ,, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### టి.డి.పి.సీనియర్ కార్యకర్త మృతి

భీమునిపట్నం : భీమునిపట్నం బ్యాంకు కాలనీ వున్న టి.డి.పి సీనియర్ కార్యకర్త నర్రా కుటుంబరావు ఈ రోజు మృతి చెందారు. టి.డి.పిలో ఎన్నో కీలక పథవులు అధిరోహించారు. ఆయన భౌతిక గాయాన్ని మాజీ మంత్రి ఆర్.ఎస్.డి.పి.ఏ.ఎన్.రాజు , భీమిలిటౌన్ టి.డి.పి.అధ్యక్షులు గంటా నూకరాజు, మారోజు సత్యప్రసాద్ , బి.నరసిహమూర్తి పి.యోగి, పులువురు సందర్శించి నివాళులు అర్పించారు.

## కోనసీమ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ క్రీడోత్సవాలు



అమలాపురం : అంబేద్కర్‌సేవాసమితి మరియు కోనసీమ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు అంబేద్కర్ వర్ధంతిని పురష్కరించుకుని అంబేద్కర్ క్రీడోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ ఆటల పోటీలు ఫుట్‌బాల్ మరియు అథ్లెటిక్స్ 10మీ.లు, 200మీ.లు, 400మీ.లు బాలబాలికలు 400 మంది క్రీడాకారులు ఈ ఆటల పోటీలో పాల్గొనడం జరిగింది. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర గిడ్డంగుల శాఖ మాజీ ఛైర్మన్ కుడుపూడి సూర్యనారాయణరావు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్‌లు కల్పించిన మహెూన్నతమైన వ్యక్తి డా.అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో అందరూ ఉన్నత విద్యను అభ్యసించి మంచి ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని కోరారు. కార్పోరేషన్ విద్య వచ్చిన తరువాత విద్యావిధానం మర్ఒత్తం నాశనం అయ్యిందని, దీనితో పాటు క్రీడలు కూడా అంతరించిపోయాయిని, స్కూల్లను యూనివర్స్‌ల్ కూడా కొప్పుకొట్లఏని వారు నేషనల్ కప్పుకొట్టడం అనేది హ ఆస్యాస్పదమని అన్నారు. క్రీడల అనంతరం విజేతలకు అంబేద్కర్ సేవాసమితి మరియు కోనసీమ ఫుట్‌బాల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చీకురుమెల్లి కిరణ్‌కుమార్ విజేతలకు బహుమతులను, సర్టిఫికేట్‌లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్ మాట్లాడుతూ శారీరక దారుడ్యం ఉన్నప్పుడే మానసిక ప్రశాంతత ఉంటుందని అన్నారు.

క్రీడను అభివృద్ధి చేసే దిశగా మా అసోసియేషన్ కృషి చేస్తుందని తెలియజేసారు. ప్రతి ఒక్కరూ పట్టుదలతో ఆటల యందు ఆసక్తి కలిగి మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అల్లవరం ఎస్ఐ డి.ప్రశాంత్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు కోట రామ్మోహనరావు, అంబేద్కర్ సేవాసమితి ఉపాధ్యక్షులు సంసాని రత్నకుమార్, రుద్రరాజు రవికుమార్, పట్నాల వెంకటరమణ, మల్లిఖార్జునరావు, యలమంచిలి శ్రీనివాస్, నక్కా సంపత్‌కుమరార్, పియిటిలు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## ప్రపంచ ముప్పు ఉ.కొరియా

భారత్ సాయం చేయాలని అగ్రరాజ్యం అమెరికా కోరింది. ప్యాంగ్యాంగ్ ఖండాంతర అణు క్షిపణుల ప్రయోగాలు చేపట్టకుండా అడ్డుకట్ట వేసేందుకు మిత్రదేశాలు ముందుకు రావాలని అమెరికా ఆశించింది.

**మోదీతో సత్సంబంధాలు..**

భారత ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోదీతో మాకు చక్కని అనుబంధం ఉంది. ఉత్తర కొరియాపై ఒత్తిడి తేగల దేశాలపై మా విస్తృత చర్చల్లో చర్చించాం అని అమెరికా ప్రభుత్వ అధికార ప్రతినిధి హేథర్ నౌవర్ట్ తెలిపారు. ఉత్తర కొరియా అంతర్జాతీయ సమస్య. ఇది ప్రపంచ ముప్పుగా పరిణమించింది. ఈ అంశంపై భారత్ మాకు మరింత సాయం చేయగలదని ఆశిస్తున్నాం. ప్రభుత్వంతో మేం ఈ తరహా చర్చలు కొనసాగిస్తాం అని అన్నారు.

**కొనసాగుతున్న ఒత్తిడి ప్రక్రియ..**

ఉత్తర కొరియాతో చైనా, రష్యాకు ప్రత్యేక ఆర్థిక సంబంధాలు ఉన్నాయని హేథర్ నౌవర్ట్ అన్నారు. ప్యాంగ్యాంగ్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ఆ బంధాన్ని ఉపయోగించాలని మేం చైనాను కోరుతున్నాం. వారితో మా చర్చలు కొనసాగిస్తున్నాం. ఈ ఏడాది ఇప్పటికే నాలుగు సార్లు చర్చించాం. చర్చల్లో భాగంగా తుది భేటీకి అధ్యక్షుడు ట్రంప్, ప్రభుత్వ కార్యదర్శి బీజింగ్ వెళ్లారు. ఉత్తర కొరియాపై చాలా దేశాలు ఒత్తిడి చేయగలవు. ఐతే చైనాపై మాకు ఎక్కువ నమ్మకం ఉంది. రష్యా, చైనా సమక్షంలోనే ప్యాంగ్యాంగ్‌పై ఐరాసలో ఆంక్షలు విధించాం. ఆ దేశ వాసులను వెనక్కి పంపేయాలని మిగతా దేశాలను కోరాం. ఎందుకంటే బానిసల్లా పనిచేసే వారు సంపాదించే డబ్బు వారి వద్ద ఉండదు. 20 కన్నా ఎక్కువ దేశాలు ఉత్తర కొరియాపై ఒత్తిడి పెంచుతున్నాయి. ఆ దేశం నుంచి దౌత్యవేత్తలు, అధికారులను వెనక్కి రప్పిస్తున్నాయి. ఒత్తిడి ప్రక్రియ ఇలాగే కొనసాగుతుంది అని హేథర్ తెలిపారు.

## నిరుద్యోగ భృతిపై ప్రకటన?

కమిటీ ఇచ్చిన నివేదికకు కేబినేట్ ఆమోద ముద్ర వేసింది. వాల్మీకి, బోయలను ఎస్టీల్లో చేర్చాలని కేంద్రాన్ని కోరుతూ తీర్మానం చేసింది.

2017-20 ఐటీ పాలసీ, పోలవరం హైడ్రో పవర్‌స్టేషన్‌ను కేబినెట్ ఆమోదం తెలిపింది. దేశంలోనే తొలిసారిగా నూతన ఐటీ విధానానికి ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఒకే చోట ఐటీ, ఐటీ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నూతన విధానంతో ఏపీలో ఐటీకి మరింత ప్రోత్సాహం ఇవ్వనుంది. ఏపీ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. శుక్రవారం నాలుగు గంటలకు భేటీ అయిన కేబినెట్ పలు విషయాలపై నిశితంగా చర్చించి కొన్ని పాలసీలకు ఆమోదం తెలిపింది. ముఖ్యంగా 2017-20 ఐటీ పాలసీకి ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. పోలవరం హైడ్రో పవర్‌స్టేషన్‌ను కేబినెట్ అంగీకరించింది. ఇదిలా ఉంటే దేశంలోనే తొలిసారిగా నూతన ఐటీ పాలసీకి ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఒకే చోట ఐటీ, ఐటీ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నూతన విధానంతో ఏపీలో ఐటీకి మరింత ఊతమివ్వనుంది. ఇదిలా ఉంటే.. వాల్మీకీ, బోయనలను ఎస్టీల్లో చేర్చాలని సత్యపాల్ కమిటీ ఇచ్చిన నివేదికకు కేబినేట్ ఆమోదముద్ర వేసింది. వాల్మీకీ, బోయలను ఎస్టీల్లో చేర్చాలని కేంద్రాన్ని కోరుతూ తీర్మానం చేసింది. కాగా ఈ సమావేశంలో కాపులను బీసీల్లో చేర్చే అంశంపై కూడా చర్చిస్తున్నట్లు సమాచారం.

## ప్రత్యేక హోదాలా ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామన్నారు

కోట్ల వరకు పెరిగింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.12వేల కోట్లు ఖర్చు చేశాం. పోలవరం పనులకు ఇంకా రూ.42వేల కోట్లు అవసరం. కేంద్రం తీసుకొచ్చిన కొత్తచట్టం వల్ల భూసేకరణ అంచనాలు పెరిగాయి. సకాలంలో పోలవరం పూర్తికావాలన్నది మా లక్ష్యం. ప్రత్యేక హోదాపై నేను త్యాగం చేయలేదు, విజ్ఞత ప్రదర్శించా. ప్రత్యేక హోదాలో ఉన్నవన్నీ ప్రత్యేక ప్యాకేజీ ద్వారా ఇస్తామని ఆర్థికమంత్రి చెబితే అందుకు ఒప్పుకున్నా. విభజన చట్టంలోని హామీలు, కేంద్ర సహకారంపై మాట్లాడుతున్నా. రాష్ట్ర ప్రభుత్వంపై నమ్మకంతో రైతులు భూ సమీకరణ ద్వారా 33వేల ఎకరాలు ఇచ్చారు. రాజధాని రైతులకు కేంద్రం కేపిటల్ గెయిన్ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లోని అసెంబ్లీ స్థానాలు 175 నుంచి 225 స్థానాలకు, తెలంగాణలో 119 అసెంబ్లీ సీట్లను 153కు పెంచుతామని విభజన చట్టంలో పేర్కొన్నారు. కానీ ఇప్పటి వరకు చేయలేదు అని చంద్రబాబు వివరించారు.

## మతాచారాలపై రాజకీయం చేయొద్దు

కుటుంబం మొత్తం శివ భక్తులం. అయితే ఇలాంటి విషయాలను మేం బయటకు చెప్పుకోం. ఎందుకంటే అది వ్యక్తిగత అభిప్రాయమని మేం భావిస్తాం. వీటిని ఎవరూ ధ్రువీకరించాల్సిన అవసరం లేదు అని రాహుల్‌గాంధీ తెలిపారు. దీన్ని అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేయాల్సిన అవసరం తమకు లేదని పేర్కొన్నారు. అమ్రేలీలోని వ్యాపారులతో చర్చ సందర్భంగా రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు.

ఆ రోజు ఏం జరిగిందో నేను చెబుతాను. ముందు నేను ఆలయంలోకి వెళ్లి పర్యాటకుల పుస్తకంలో సంతకం చేశాను. ఆ తర్వాత భాజపాకు చెందిన వ్యక్తులు నా పేరును రెండో పుస్తకంలో రాశారు అని రాహుల్ ఆరోపించారు. గుజరాత్ ఎన్నికల ప్రచారంలో ఉన్న రాహుల్.. గత బుధవారం సోమ్‌నాథ్ ఆలయాన్ని దర్శించిన విషయం తెలిసిందే. రాహుల్ పేరు హిందూయేతరులకు ఉద్దేశించిన రిజిస్టరులో నమోదు కావడంతో ఇది కాస్తా వివాదాస్పదంగా మారింది. ఆయన హిందువు కాదంటూ విమర్శలు వెల్లువెత్తాయి. అయితే భాజపా కుట్ర వల్లే ఈ పొరబాటు జరిగిందని కాంగ్రెస్ ఆరోపించింది.

## పెనుతుపానుగా మారిన ఓఖి

దీవులకు 110 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉన్నట్లు తెలిపింది. 17 కిలోమీటర్ల వేగంతో వాయువ్య దిశగా కదులుతోంది. రాగల 24 గంటల్లో ఇది మరింత తీవ్రతరంగా మారే సూచనలు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నెల 4వరకు పెనుతుపానుగా కొనసాగనున్నట్లు చెబుతున్నారు.

అతి భారీ వర్ష సూచన

ఓఖి ప్రభావంతో తీరం వెంబడి గంటకు 100-110 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీయనున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. మరో 24 గంటల్లో కేరళ, కర్ణాటక, లక్షద్వీప్‌లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కేరళలో 20 సెం.మీల వర్షపాతం నమోదయ్యే అవకాశాలున్నాయి. పెనుగాలుల వల్ల చెట్లు, సెల్‌టవర్లు విరిగిపడే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. శబరిమల వెళ్లే యాత్రికులు అప్రమత్తంగా ఉండాలని తుపాను ప్రభావిత రాష్ట్రాలు హెచ్చరికలు జారీచేశాయి.

9 మంది మృతి

తుపాను కారణంగా తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో 8మంది మృతిచెందారు. తమిళనాడులోని కన్యాకుమారిపై దీని ప్రభావం తీవ్రంగా ఉంది. కన్యాకుమారి, తూత్తుకుడి, తిరునెల్వేలి, రామనాథపురం, పుదుకోట్టై, తిరుచ్చి జిల్లాల్లో గురువారం నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. మరో 24 గంటలు భారీవర్షాలు కురుస్తాయని హెచ్చరికలు జారీచేయడంతో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. శుక్రవారం తమిళనాడులోని 11 జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. మత్స్యకారులెవరూ సముద్రంలో చేపలవేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీచేశారు.

## 46 వేల భారతీయులకు అమెరికా పౌరసత్వం

సెక్యూరిటీ (డీహెచ్ఎస్) వెల్లడించింది. దీనికి సంబంధించిన నివేదికను డీహెచ్ఎస్ విడుదల చేసింది. అక్టోబర్ 1, 2015 నుంచి సెప్టెంబర్ 30, 2016 వరకు అమెరికా ప్రభుత్వం మొత్తం 7.53లక్షల మంది వ్యక్తులకు యూఎస్ పౌరసత్వాన్ని కల్పించింది. వారిలో ఆరు శాతం భారతీయులు ఉన్నారు. అత్యధిక సంఖ్యలో యూఎస్ పౌరసత్వాన్ని అందుకున్న వారిలో మెక్సికన్లు అగ్రస్థానంలో నిలిచారు. మెక్సికో నుంచి వచ్చిన వారికి పౌరసత్వం ఇచ్చే సంఖ్య ఏటా తగ్గుతోంది.

## యూపీలో భాజపా జయకేతనం

బరేలీ, ఆగ్రా, ఫిరోజ్‌బాద్, మథుర, కాన్పూర్, సహరాన్‌పూర్, అలహాబాద్, మోరాబాద్, ఝాన్సీల్లో భాజపా గెలుపొందగా.. మిగతా రెండు స్థానాలు మేరట్, అలీగఢ్‌లో బహుజన సమాజ్ పార్టీ విజయం సాధించింది. ఇంకా కొన్ని వార్డుల్లో లెక్కింపు కొనసాగుతోంది.

మరోసారి అభివృద్ధిదే గెలుపు: మోదీ

యూపీ స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ హర్షం వ్యక్తం చేశారు. దేశంలో మరోసారి అభివృద్ధే విజయం సాధించిందని మోదీ అన్నారు. ఇంతటి భారీ విజయాన్ని కట్టబెట్టిన యూపీ ప్రజలకు ట్విటర్ వేదికగా ధన్యవాదాలు తెలిపారు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, పార్టీ కార్యకర్తలకు శుభాకాంక్షలు. ప్రజల అభివృద్ధి కోసం మరింత కష్టపడి పనిచేసేలా ఈ విజయం మనకు స్ఫూర్తినిస్తుంది అని ప్రధాని ట్వీట్ చేశారు.

## దక్షిణ కొరియా పర్యటనకు చంద్రబాబు

పోర్టుతో భాగస్వామ్యానికి సంబంధించి జరిగే బిజినెస్ సెమినార్‌లో సీఎం పాల్గొంటారని చెప్పారు. అనంతపురంలో స్మార్ట్ ఇండస్ట్రియల్ సిటీ ఏర్పాటుకు 4న ఎస్సెల్ట్ గ్రూపుతో ఏపీఈడీబీకి మధ్య ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు తెలిపారు. కియా మోటర్స్‌కి సంబంధించి 17 సంస్థలతో ఏపీఐఐసీ, ఈడీబీ ఎంవోయూలు చేసుకుంటాయని చెప్పారు.

## 3న భువనేశ్వరి అమ్మవారికి
# దేవకాంచన పత్రితో అధివాసం



విశాఖపట్నం : సబ్బవరం మండలం, యాతపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో వెలసియున్న భువనేశ్వరి దేవి అమ్మవారికి డిసెంబర్ 3వ తేదీన 86వ ఆదివాస మహోత్సవాన్ని దేవకాంచన పత్రితో నిర్వహించ నున్నట్లు శ్రీ భువనేశ్వరీ దేవీ సంస్థాన్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఓంకార రుషి తెలిపారు. డిసెంబర్ 3వ తేదీ విశాఖ నక్షత్ర శుభపుష్కార్య యోగం, శుభ లగ్నమున, అభిజిత్ లగ్నమున అమ్మవారి దివ్య శిలావిగ్రహానికి దేవకాంచన పత్రితో యథా తథంగా మంగళస్నానాలు తదితర కార్యక్రమాలకు దివ్యాలం కరణ, అర్చనాది కార్యక్రమాలతో పాటు దేవకాంచన పత్రితో ఆదివాస మహోత్సవంను నిర్వహిస్తామని తెలిపారు. అమ్మవారికి సేవ చేస్తే అన్ని ఫలితాలు, సుఖాలు పొంద వచ్చన్నారు. ఇది 86వ ఆదివాసమని పేర్కొన్నారు. భక్తులు కార్తీక మాసంలో అమ్మవారికి దేవకాంచన పత్రితో పూజలు చేస్తే సర్వ కోరికలు తీరుతాయి. భక్తులు పంచామృతాలు, చీర, కుంకుమ తెచ్చుకొని అమ్మ వారికి సమర్పించి అమ్మ కృపకు పాత్రులు కాగలరని ఓంకార రుషి వివరించారు.


# ఎయిడ్స్‌రహిత సమాజం కోసం కృషి చేయాలి




గాజువాక: ఎయిడ్స్ రహిత సమాజం కోసం మనమందరం కృషి చేయాలని విశాఖ జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్ శివప్రసాద్ కోరారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సంధర్బంగా జనసేన పార్టీ ఆద్వర్యంలో పాత గాజువాక కూడలి నుంచి కొత్త గాజువాక కూడలి వరకు ఎయిడ్స్ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ విచ్చలవిడి లైంగిక సంపర్కం వలన ఎయిడ్స్‌బారిన పడుతున్నారని తద్వారా ఆనారోగ్యబారిన పడి, చివరకు ప్రాణాలను సైతం వదిలే పరిస్థితికి నెలకొం టుందని ఆందోళన వ్యక్తం చేసారు. సమాజాన్ని పట్టి పీడిస్తున్న రోగాలలో ఎయిడ్స్‌మహామ్మారి ఒకటని దీనిని సమాజం నుంచి పారద్రోలే వరకు మనమందరం కృషి చేయాలని సూచించారు. దీంట్లో యువత ముఖ్య పాత్ర పోషించాలని తెలిపారు.

ఈ ర్యాలీలో గాజువాక జనసేన కో-ఆర్డినేటర్స్ జాగారపు శ్రీను, గుంటూరి మూర్తి, రామారావు, కీలశి నాయుడు, శ్రీకాంత్, కరణం పైడిరాజు, ఎ.వాసుదేవరావు, పవన్, జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి గంటా జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేస్తున్న సనపల పాండురంగారావు


మాధవధార : విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు మాధవధార బిర్లా జంక్షన్ వద్ద ఎన్టీఆర్ విగ్రహం అవరణలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం అధికార ప్రతినిధి సనపల పాండు రంగారావు అన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి పంపిణి చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాలయాల్లో విద్య నభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రపంచ దేశాల్లో ఉన్న విద్య విధానాన్ని ఆంధ్రలో ప్రవేశ పెట్టే విదంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర తెలుగు యువత అర్గనైజింగ్ కార్యదర్శిపేడాడ సత్యనారాయణ, తెలుగు యువత కార్యదర్శి మూల రాము, వార్డు ఉపాధ్యక్షురాలు పప్పల రామరాజ్యం, టిడిపి నాయకులు బత్తుల శ్రీనివాస్ చక్రవర్తి, టిడిపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



విశాఖపట్నం వైఎస్ఆర్ సిపీ నగర మరియు పార్లమెంట్ అధ్యక్షునిగా నియమితులయిన తరువాత తొలిసారి దక్షిణ నియోజకవర్గ కార్యాలయానికి విచ్చేసిన మళ్ల విజయప్రసాద్ మరియు తైనాల విజయకుమార్‌కి వైఎస్ఆర్ సిపీ యువజన విభాగం తరుపున సత్కారం చేసి జ్ఞాపికలు అందజేసినిన యువజన విభాగం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కొండా రాజీవ్‌గాంధీ. ఈ కార్యక్రమంలో సమన్వయ కర్త కోలా గురువులు, యువజన విభాగం ప్రతినిధులు రెడ్డి శ్రీను, సీతా రెడ్డి, బండి దేముడు, బాదంపూడి వాసు, అప్పన్న,విజయ్, రెడ్నం మహేష్, బుజ్జి, చల్లా రాజు, అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏయూతో ఐఎన్ఎస్ విశ్వకర్మ ఎంఓయూ

## - నేవీ సెయిలర్స్‌కు బిఎస్సీ కోర్సు నిర్వహణ
## - వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు


ఎంఓయూ పత్రాలు మార్చుకుంటున్న ఏయూ, నేవీ అధికారులు

ఆంధ్రాయూనివర్శిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో నేవీకి చెందిన ఐఎన్ఎస్ విశ్వకర్మ అవగాహన ఒప్పందం చేసుకుంది. నేవీలో పనిచేసే సెయిలర్స్‌కు బిఎస్సీకోర్సును ఆంధ్రవిశ్వవిద్యాలయం అందించనుంది. దీనికి సంబంధించిన ఒప్పంద పత్రాలపై ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు, ఐఎన్ఎస్ విశ్వకర్మ కమాండింగ్ ఆఫీసర్ కమోడోర్ అజయ్ గులే లు సంతకాలు చేశారు. దీనిలో భాగంగా నేవీ సెయిలర్స్‌కు బిఎస్సీ (షిప్ బిల్డింగ్ అండ్ హల్ మెయింటెనెన్స్)కోర్సును నిర్వహిస్తున్నారు. అవగాహన ఒప్పందాలను మార్చుకున్న అనంతరం ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు మాట్లాడుతూ త్వరలో నావికా దళ ఉద్యోగులలకు న్యాయశాస్త్ర సంబంధిత కోర్సులు అందింస్తామన్నారు. ఇప్పటికే సర్టిఫికేట్, డిప్లమోకోర్సులను నిర్వహిస్తున్నామని, ప్రస్తుత ఎంఓయూతో మూడేళ్ల కాలవ్యవధి కలిగిన బిఎస్సీ డిగ్రీని అందించడం జరుగుతుందన్నారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ రీ సెటిల్‌మెంట్ అందిస్తున్న ప్రోత్సాహంతో ఇవన్నీ సాధ్యపడు తున్నాయన్నారు.

ఆచార్య నాగార్జున వర్సిటీ వీసీ ఆచార్య ఏ.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రక్షణ రంగాలలో విశ్వవిద్యాలయం ఎంఓయూ చేసుకోవడం మంచి పరిణామమన్నారు. భవిష్యత్తులో మరిన్ని కోర్సులను రక్షణ రంగాల ఉద్యోగులకు అందించాలన్నారు.

కమోడోర్ అజయ్‌గులే మాట్లాడుతూ రక్షణ రంగాన్ని విద్యా వ్యవస్థతో కలసిసాగడం జరుగుతోందన్నారు. రక్షణ రంగాల ఉద్యోగులకు అవసరమైన కోర్సులు, శిక్షణ అందించడం పట్ల ఏయూకు కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ఆచార్య కె.గాయిత్రీ దేవి, రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వర రావు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎస్ అవధాని, కమాండర్ ఏ.ఎస్ పర్వీకర్, లెఫ్టెనెంట్‌కమాండర్ ఎలిజబెత్, అకడమిక్ డీన్ ఆచార్య కె.నిరంజన్, ఏయూ రక్షణరంగాల సంయుక్త విద్యాకార్యక్రమాల సమన్వయకర్త ఉజ్వల్‌కుమార్ ఘటక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆచార్య నాగార్జున వర్సిటీ వీసీ రాజేంద్ర ప్రసాద్‌ను సత్కరించి జ్ఞాపిక బహూకరించారు.

### సర్టిఫికేట్ల ప్రదానం

ఆంధ్రవిశ్వవిద్యాలయం మెరైన్ ఇంజనీరింగ్ కోర్సులో స్వల్పకాలిక శిక్షణ పూర్తిచేసిన రక్షణ రంగ ఉద్యోగులకు శుక్రవారం ఉదయం వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు సర్టిఫికేట్లు ప్రధానం చేశారు. శిక్షణ పూర్తిచేసిన రక్షణ రంగ ఉద్యోగులను అభినందించారు. కార్యక్రమంలో ఆచార్య నాగార్జున వర్సిటీ వీసీ ఆచార్య ఏ.రాజేంద్ర ప్రసాద్, వర్సిటీ రెక్టార్ ఆచార్య కె.గాయిత్రీ దేవి, రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వర రావు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎస్ అవధాని, మెరైన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి వి.వి.ఎస్ ప్రసాద్, ఏయూ రక్షణరంగాల సంయుక్త విద్యాకార్యక్రమాల సమన్వయకర్త ఉజ్వల్‌కుమార్ ఘటక్ తదితరులు పాల్గొన్నారు.


శిక్షణ పూర్తిచేసుకున్న రక్షణ రంగ ఉద్యోగులతో ఏయూ, నేవీ అధికారులు

# సత్తా చాటుకున్న అనకాపల్లి సిఐ విద్యాసాగర్

## - 10 రోజుల్లో ఛేదించిన చోరీ కేసు
## - తగ్గుముఖం పట్టిన చైన్ స్నాచింగులు

అనకాపల్లి : సంపతిరావు విద్యాసాగర్..అలియాస్ సిహెచ్ విద్యాసాగర్ అనకాపల్లి పట్టణ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ గతంలో అనకాపల్లి రూరల్ ఎస్సైగా పనిచేసి ప్రస్తుతం టౌన్ సిఐగా పనిచేస్తూ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. తనదైన శైలిలో నేర పరిశోధన చేయటంలో ఆయనకి ఆయనే దిట్ట అనే గుర్తింపు ఉన్నతధికారుల నుండి పొందారంటే అతిశయుక్తి కాదా. ఆయన వచ్చిన అనతి కాలంలోనే చైన్‌స్నాచింగులు తగ్గుముఖం పట్టాయి. శాంతి భద్రతలు గతంకంటే మెరుగుపడ్డాయి. మంచి టీమ్ తయారు చేసుకుని, నిరంతరం డేఘ కళ్లతో పట్టణంలో గస్తీనిసీడలో కాపాడుతూ వస్తున్నారనటంలో సందేహం లేదు. ఉన్నది ఉన్నట్లు, మాట్లాడే స్వభావం, మంచిని మంచిగా, చెడును, చెడుగా, చెప్పే, ధైర్యం, ఆయన సొంతం. అవసరమైతే, ఎంతటి వారికైనా, ఇది తప్పు అని చెప్పే మనస్తత్వం కలిగిన, విద్యాసాగర్‌కు అనకాపల్లిలో సంచలనం రేపిన కొత్తూరు విశాఖ గ్రామీణ బ్యాంకు చోరీ కేసు పెద్ద సవాల్‌ను విసిరింది. అయితే, ఆయన కూడా, అంతేసవాల్‌గా స్వీకరించారు. 10 రోజులలో కేసును శోదించి, చేదింఛారు. 10 రోజుల పాటు అజ్ఞాతంలో ఉన్నారు. అందరు సెలవుపై వెళ్లారనుకున్నారు. కాని కేసును చేదించేందుకు బెంగుళూరు వంటి ప్రాంతాలలో నెరస్తులను, సంచరిస్తున్నారని సమాచారం మేరకు దర్యాప్తు నిర్వహించారు. వేలిముద్రలు, ఇతర ఆదారాలతో నేరస్తులను, అదుపులోకి తీసుకున్నారు. అంతేకాదు, నేరస్తులు అపహరించిన సొమ్మును, బంగారాన్ని, స్వాదీనం చేసుకున్నారు. మిస్టరీగా మారిన, ఈ దొంగతనం జరిగిందా? అసలు దొంగలు పడ్డారా? లేక ఉద్యోగులే డ్రామా ఆడుతున్నారా? ఇంటి దొంగల పనేనా? అనే అనుమానాల నేపద్యంలో అత్యంత చాకచక్యంగా తనదైన శైలిలో తనదైన మార్కు పరిశోధనతో మొత్తం వ్యవహారాన్ని కొలిక్కి తెచ్చి, దోషులను, మీడియా ముందు, పెట్టడం ఉన్నతధికారుల ప్రశంసలు అందుకునేలా చేసింది. మరో మెట్టు ఎక్కేందుకు ఆస్కారం కలిగించింది అనడంలో సందేహం లేదు. అన్ని వర్గాలలో, వయసుతో పనిలేకుండా, కలగలిసి పోయే, సిఐ విద్యాసాగర్ 50 వ జన్మదిన వేడుకలు గడిచిన బుధవారం జరిగిన తీరు ఆయనలో హిరోఇజాన్ని చాటిచెప్పింది. అభిమానుల సంఖ్యను పెంచింది. మంచి చేసినా, అధికారులకు ప్రజలు ఎప్పుడు ప్రశంసలు అందిస్తూనే ఉంటారు. అదే మాదిరిగా అనకాపల్లి టౌన్ సిఐకి కూడా పలువురు అభిమానులు, డిజిటల్ బోర్డులు, కేక్ కటింగ్‌లు, వస్త్రదానాలు, అన్నదానాలు, పండ్లు, మిఠాయిలు, పంచి తమ స్వంత కుటుంబ సభ్యులు జన్మదినోత్సవంగా జరుపుకున్నట్లుగా, నిర్వహించడం చూస్తే ఆయన సంపాదించుకున్న అభిమానుల తేటతెల్లమవుతుంది. అధికారి అయినా, రాజకీయ నేత అయినా, చివరకు, సామాన్యుడైనా, మంచి చేస్తే, అభిమానులు ప్రజలు ఇలాగే ఎక్కడ పెట్టుకోవాలో అక్కడే పెట్టుకున్నారన్నది బుధవారం జరిగిన సిఐ విద్యాసాగర్ జన్మదిన వేడుకలు రుజువు చేసాయిఅనడంలో సందేహం లేదు మరి.


సిఐ విద్యాసాగర్

## ఈనెల 3వ తేదీన సింహాద్రిపై
## వృశ్చిక దీపారాధన



సింహాచలం : సింహాద్రిపై ఈనెల 3వ తేదీన వృశ్చిక దీపారాధన కార్యక్రమం సంధర్బంగా సాయంత్రం గం.7ల తరువాత స్వామివారి దర్శనములు లభించవు అని ఆలయ సహాయ కార్య నిర్వహణాధికారి ఆర్వి విఎస్ ప్రసాద్ తెలిపారు. ఆరోజు సాయంత్రం తొలుత విశ్వక్షేణ ఆరాధన , పుణ్యా హవచనం, తరువాత భోగమండపం,ఆస్థాన మండపం , ఆలయ ప్రకారం చుట్టూ దీపారాధన కార్యక్రమం. గ్రామ తిరువీధి , నైవేద్యం సమర్పణ, మంగళాశాసనం, తీర్థగోష్టి , పవళింపు సేవ జరిగే సరికి రాత్రి గం.11ల వరకు జరుగనున్నట్లు సహాయ కార్యనిర్వహణాధికారి ప్రసాద్ తెలిపారు.

# మాధవధార అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో నిత్య అన్నదానం


అన్నదాన కార్యక్రమం ప్రారంభిస్తున్న సనపల వరప్రసాద్

మాధవధార : మాధవధార అయ్యప్ప సేవ సంఘం అద్వర్యంలో నిత్య అన్నధానలో భాగంగా శుక్రవారం నగర తెలుగుయువత ఉపాధ్యాక్షులు సనపల వరప్రసాద్ అర్థిక సహాయంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని సనపల వరప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నిత్యం స్వామి మాలధారణ ధరించిన స్వాములకు అన్నదానం చేయ్యడం వల్ల ఎంతో అనందంగా ఉందని అన్నారు. ఇటువంటి సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్న అయ్యప్ప సేవా సంఘం ప్రతినిధులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సంఘం నిర్వహకులు ఎం.కిషోర్‌కుమార్, శ్రీ మాధవ యువజన సమాజం కార్యదర్శి సనపల అప్పలస్వామి, ఎం.రవి, ఎస్.గోవింద్, ఎస్.వెంకటరావు, సనపల తాత, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహపూరితంగా ప్రారంభమైన వైజాగ్‌ఫెస్ట్-2017



ఏయూ : ఆంధ్రా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో శుక్రవారం వైజాగ్ ఫెస్ట్ 2017 అత్యంత ఉత్సాహపూరితంగా ప్రారంభమైంది. ఆంధ్రా యూనివర్శిటీ ఉపకులపతి ఆచార్య జి.నాగేశ్వరరావు వైజాగ్‌ఫెస్ట్ 2017ను ప్రారంభించారు. ఎయు మాజీ వైస్‌ఛాన్సలర్ కె.వి.రమణ అధ్యక్షత వహించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో వైజాగ్‌ఫెస్ట్ వైస్ ఛైర్మెన్, మాజీ ఎమ్మెల్సీ ఎం.వి.ఎస్.శర్మ, ప్రముఖ సినీ రచయిత సుద్దాల అశోకతేజ, జిల్లా జడ్జి జ్యోతిర్మయి, ఎయు రిజిస్ట్రార్ వి.ఉమామహేశ్వరరావు, విజయనగరం సంగీతకళాశాల ప్రిన్సిపాల్ అనురాధ పరమేశం, ప్రముఖ కవి, రచయిత శ్రీ రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సభకు వైజాగ్‌ఫెస్ట్ 2017 ప్రధాన కార్యదర్శి ఎ. అజ శర్మ ఆహ్వానం పలికారు. వక్తలు మాట్లాడుతూ ఇటువంటి ఫెస్ట్‌లు ఒక ప్రత్యామ్నాయ సాంస్కృతిని పెంపొందించేందుకు వినియోగపడతాయని అభిప్రాయపడ్డారు. ఫెస్ట్‌లో భాగంగా నిర్వహిస్తున్న గురజాడ సాహిత్యవేదికలో శ్రీ రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. సంగీత కళాశాల ప్రిన్సిపల్ అనురాధ పరమేశం తమ సందేశాన్ని వినిపించారు. రచయితలు తమ కవితలను వినిపించారు. సాంస్కృతిక విభాగానికి ప్రముఖసినీ రచయిత సుద్దాల అశోక తేజ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఫెస్ట్‌లో అబ్దుల్‌కలాం సైన్సు ప్రాంగణాన్ని ఎయు రిజిస్ట్రార్ వి.ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. ఈ సైన్సు ప్రాంగణంలో వివిధ కాలేజీలు, స్కూళ్ల నుండి విద్యార్థులు తమ తమ ప్రయోగాలను, ప్రాజెక్టులను ప్రదర్శించారు. సాంస్కృతిక వేదికపై సుద్దాల అశోకతేజ అమరావతిపై వ్రాసిన పాటకు కళాకారులు నృత్యరూపం ప్రదర్శించారు. ప్రారంభగీతంగా శ్రీ గురజాడ వ్రాసిన దేశమును ప్రేమించుమన్నా... అనే గేయాన్ని కళాకారులు ఆలపించారు. శుక్రవారంవేలాదిగా హాజరైన వైజా ఫెస్ట్‌లో అత్యంత ఉత్సాహంగా సందర్శకులు పాల్గొనడం విశేషం.

# మంత్రి గంటాకు శుభాకాంక్షలు తెలిపిన కెయన్‌ఆర్



గాజువాక: రాష్ట్ర మానవ వనరులు, విద్యాశాఖామంత్రి గంటా శ్రీనివాసరావుకు జన్మదిన శుభాక్షంక్షలను గాజువాక ప్రాంతానికి చెందిన కెయన్‌ఆర్ కన్‌స్ట్రక్షన్ అధినేత, అఖిల భారత కాపు సమాఖ్య కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్. కర్ణంరెడ్డి నర్సింగ రావు తెలిపారు. శుక్రవారం జన్మదినం సంధర్బంగా ఏబికెఎస్ రాష్ట్ర మహిళ వైస్ ప్రెసిడెంట్ కేదరి లక్ష్మి, తదితరులు మంత్రి ఇంటికి వెళ్ళి పుష్పగుచ్ఛానిచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలను తెలిపారు. నిగర్వి, మిత భాషి, ప్రజాసేవకులు మంత్రి గంటా నిండూ నూరేళ్ళు అష్టఐశ్వర్యాలతో జీవించాలని, మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. గంటా అభిమానులు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# విజయభాను సంపాదకీయం

## మలేరియా మరణాలు తగ్గుముఖం

మలేరియా వల్ల మరణాలు తగ్గాయని 2020 నాటి లక్ష్యానికి అనుగుణంగా ముందుకు పోతున్నామని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా అంటున్నారు. మిగతా వర్ధమాన దేశాలతో పోలిస్తే ఆరోగ్య పరిరక్షణతో సహా వివిధ రంగాలలో భారత్సాధిస్తున్న అభివృద్ధిని కాదనలేము. కానీ ఇటీవలి కాలంలో మలేరియా వ్యాధి నిర్మూలనకు భారత్‌లో సగటు కేటాయింపు తక్కువగా ఉండటం కూడా గమనించదగిన విషయం. వ్యాధులను నిర్మూలించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నెలకొల్పాలన్న ఆశయానికి మన దేశం ఎంతో దూరంగా ఉన్నదని తాజాగా మలేరియా వ్యాధిపై ప్రపంచ ఆరోగ్య సంస్థ వెలువరించిన నివేదికను బట్టి తెలుస్తున్నది. 21వ శతాబ్దం మనదేనని, ఆసియాలో ఆర్థిక శక్తులుగా అవతరిస్తున్న రెండు ప్రధాన దేశాలలో మనదొకటని గర్వంగా చెప్పుకుంటున్నాం. కానీ సామాజికాభివృద్ధిలో తదనుగుణమైన వృద్ధి కనబడటం లేదనడానికి సూచనలు కనిపిస్తున్నాయి. మలేరియా మరణాల శాతాన్ని బట్టి చూస్తే భారత్ ప్రపంచంలో మొదటి నాలుగు దేశాలలో ఉన్నది. నైజీరియా, డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో పద్నాలుగు శాతం మరణాలతో మొదటి రెండు స్థానాలలో ఉంటే, ఏడు శాతం మరణాలతో బుర్కినా ఫాసో, భారత్ ఆ తరువాత స్థానంలో ఉన్నాయి. ప్రపంచంలోని పదిహేను దేశాలలోనే ఎనభై శాతం మలేరియా కారక మరణాలున్నాయి. ఈ పదిహేను దేశాలలో పద్నాలుగు దక్షిణాది ఆఫ్రికా దేశాలు కాగా, మిగతా ప్రపంచంలో భారత్ ఒక్కటే వాటి సరసన నిలిచింది. 2010 నుచి 2016 వరకు సంఖ్యలో తక్కువ మరణాలు కనిపిస్తున్నప్పటికీ, జనాభా రీత్యా చూస్తే మరణాలను తేలిగ్గా తీసిపారేయలేము. మలేరియా సోకినవారిని గుర్తించే యంత్రాంగం పటిష్టంగా లేకపోవడం పట్ల భారత్ అప్రమత్తం కావలసి ఉన్నది. మలేరియాతో మరణించినట్టు నమోదు చేయకపోవడం వల్ల సమ స్య తీవ్రత పరిగణనలోకి రావడం లేదు. అందువల్ల భారత్‌లో మలేరియా సోకిన వారికి సంబంధించి భిన్న గణాంకాలు కనిపిస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాలను ప్రాతిపదికగా తీసుకున్నా- భారత్‌లో పరిస్థితి మిగతా దక్షిణాసియా దేశాలతో పోలిస్తే దారుణంగా ఉన్నది. శ్రీలంకను ప్రపంచ ఆరోగ్య సంస్థ మలేరియా రహిత దేశంగా ప్రకటించడం గమనార్హం. మాల్దీ వ్స్ కూడా మలేరియాను పూర్తిగా నిర్మూలించగలిగింది. మలేరియాను అరికట్టడంలో ప్రపంచవ్యాప్తంగా అలసత్వం కనిపిస్తున్నది. 2015,16 సంవత్సరాలలో మలేరియా కేసులు యాభై లక్షల మేర పెరిగాయి. ప్రపంచవ్యాప్తంగా మలేరియాపై పోరాటం నిలిచిపోయిందని, దీంతో మళ్ళా పాత పరిస్థితులు వస్తున్నాయనే ఆందోళనను ప్రపంచ ఆరోగ్య సంస్థ వ్యక్తం చేసింది. 2000 సంవత్సరం నుంచి మలేరియా కారక మరణాలు తగ్గుతున్నాయి. కానీ 2015 నుంచి పరిస్థితి మారిపోయింది. దీనివల్ల 2020 సంవత్సరం వరకు పెట్టుకున్న లక్ష్యాన్ని చేరలేకపోవచ్చునని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏ దేశంలోనైనా సమాజం ఆరోగ్యవంతంగా ఉండాలంటే, అక్కడ నెలకొన్న రాజకీయ వ్యవస్థ, ప్రభుత్వ స్వభావం మీద ఆధారపడి ఉంటుం ది. సమాజం అనేక రుగ్మతలతో కొట్టుమిట్టాడుతున్నప్పుడు, ఒక్క మలేరియా వ్యాధి నిర్మూలన జరుగుతుందని ఆశించలేము. మలేరియా నిర్మూలనలో వెనుకబడటానికి అన్ని దేశాలకూ ఒకే కారణం ఉండదు. కొన్ని దేశాలు యుద్ధాలలో కూరుకపోవడం వల్ల అక్కడి ప్రజలకు బతికి బట్టకట్టడమే ఒక పెద్ద సమస్యగా మారిం ది. ఘర్షణలు సాగుతున్న సమాజాలలో అనేక మంది తిండిలేక, రోగాలతో మరణిస్తున్నారు. కొన్ని దేశాలు పారిశ్రామిక మౌలిక వసతులకు ఇచ్చిన ప్రాధాన్యాన్ని ఆరోగ్య పరిరక్షణకు ఇవ్వడం లేదు. జీవన ప్రమాణాలు పడిపోవడం వల్ల ఆ ప్రభావం ఆరోగ్యంపై పడుతున్నది. ప్రపంచవ్యాప్తంగా భిన్న శీతోష్ణస్థితులు, రాజకీయార్థిక పరిస్థితులు ఉండటం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఒక ఉమ్మడి వ్యూహం సూచించడం సాధ్యం కాదు. ఆయా ప్రభుత్వాల చిత్తశుద్ధి, సమర్థతను బట్టి ఆరోగ్య పరిరక్షణ పథకాలు అమలవుతాయి. మలేరియా వల్ల మరణాలు తగ్గాయని 2020 నాటి లక్ష్యానికి అనుగుణంగా ముందుకు పోతున్నామని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా అంటున్నారు. మిగతా వర్ధమాన దేశాలతో పోలి స్తే ఆరోగ్య పరిరక్షణతో సహా వివిధ రంగాలలో భారత్ సాధిస్తున్న అభివృద్ధిని కాదనలేము. కానీ ఇటీవలి కాలంలో మలేరియా వ్యాధి నిర్మూలనకు భారత్‌లో సగటు కేటాయింపు తక్కువగా ఉండటం కూడా గమనించదగిన విషయం. మలేరియా క్రిములలో వ్యాధికి తట్టుకునే శక్తి పెరుగుతుండటం ఆందోళన కలిగించే పరిణామం.

# ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

అచ్యుతాపురం: ప్రజలు ఎయిడ్స్ వ్యాది పట్ల అవగాహన కలిగి ఉండాలని ఎమ్‌పిపి చేకూరి శ్రీనివాస రాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన అచ్యుతా పురంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా స్థానిక పిహెచ్‌సి సామాజిక ఆరోగ్య అదికారి ఆద్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్‌పిపి మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఎయిడ్స్‌పై అను మానాలను నివృత్తి చేసుకొనే సదుపాయాలు ఉన్నాయని వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.





అనంతరం నాలుగు రోడ్ల కూడలి వరకూ ర్యాలీగా వెల్లి మానవ హారంగా ఏర్పడి నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి జనపరెడ్డి శ్రీనివాసరావు, పిహెచ్‌సి చైర్మెన్ దేశంశెట్టి ఎల్లయ్యనాయుడు, ఎమ్‌పిడిఒ బలరాముడు, ఎమ్ఇఒ దేవరాయల్, ఎస్ఐ మళ్ళేశ్వర్రావు, సామాజిక ఆరోగ్య అదికారి పి.సాంబమూర్తి, ఆరోగ్య పర్యవేక్షకులు ఆర్.సుసీలా, పి.అనురాదా, ఆరోగ్య సహాయకులు లండా అప్పలకొండ, పిహెచ్‌సి సిబ్బంది, విద్యార్ధినులు పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో విజేతలకు అభినందన

పరవాడ :నవంబరు 25, 26, 27 తేదీలలో పంజాబులోని అమృత్ సర్ లో 2వ ఇంటర్నేషనల్ షొటో కప్ కరాటే ఛాంపియన్ షిప్ - 2017లో పాయకరావు బొనంగి గ్రామానికి చెందిన కడవల లోవరాజుకి 65 కేజీల విభాగంలో మొదటి బహుమతిగా గోల్డ్ మెడల్ సాధించాడు. ఇదే గ్రామానికి చెందిన బైలపూడి చంద్రకళ 40 కేజీల విభాగంలో తృతీయ బహుమతిగా బ్రాంజ్ మెడల్ సాధించారు. అదే గ్రామానికి చెందిన కొత్తపల్లి జాన్ 45 కేజీల విభాగంలో మొదటి బహుమతిగా గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ ముగ్గురిని పరవాడ గ్రామ పెద్దలు పైల పోతునాయుడు మరియు వైఎసార్సిపి మండల యువజన విభాగ అధ్యక్షుడు పెడిశెట్టి శేఖర్ గారు గురువారం అభినందించారు. ముగ్గురు విద్యార్థులు తమకు పంజాబ్ వెళ్లడానికి సహకరించిన పైల పోతునాయుడు, పెడిశెట్టి శేఖర్ మాసవరపు నాయుడు మరియు ఇతర పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్ ఎమ్ సి ఛైర్మన్ పైల హరీష్ మరియు పైల నరేష్ , బైలపూడి అప్పారావు, పైల ప్రసాద్ పాల్గొన్నారు.

# ఎయిడ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాల్సిన అవసరం వుంది

-జిల్లా పరిషత్ అధ్యక్షులు డా.శోభ స్వాతి రాణి

విజయనగరం : ఎయిడ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దా ల్సిన అవసరం వుందని జిల్లా పరిషత్ అధ్యక్షురాలు డా. శోభ స్వాతి రాణి పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయం వద్ద జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెచ్.ఐ.వి. అంటు వ్యాధి కాదని నియంత్రించడం వొక్కటే మార్గమన్నారు. హెచ్.ఐ.వి. రోగులకు ప్రభుత్వం డాక్టర్లు చెప్పి నట్లుగా ప్రతి వొక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ఇప్పటికి చాలా కేసులను చూస్తున్నామని దీని లక్షణాలు కనబడితే ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం పొందాలని కోరారు.



**అవగాహనతోనే నివారణ**

జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ మాట్లాడుతూ అవగాహన తోనే ఎయిడ్స్ నివారించ వచ్చన్నారు. ఎయిడ్స్ ను ప్రపంచం లో 1981 సంవత్సరం లో మొట్టమొదటి సారిగా గుర్తించడం జరిగిందన్నారు. ఎయిడ్స్ నివారణ లేదన్నారు. ఎయిడ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించవలసిన అవసరం ఉందన్నారు. ప్రతి సంవత్సరం డిశంబర్ 1వ తేదీన ఎయిడ్స్ రోజుగా జరుపుకోవడం జరుగు తుందన్నారు.

రక్త మార్పిడి, సిరంజిల ద్వారా, వ్యాధి సంక్రమిస్తుందన్నారు. జాగ్రత్తలు పాటించ వలసిన అవసరం ఉందన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ఎ.ఆర్.టి. వైద్య సహాయం అందిస్తున్నామన్నారు. జిల్లలో 2791 మంది హెచ్.ఐ.వి. పాజిటివ్ వ్యాధిగ్రస్తులకు పించన్లు అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా చూస్తే హెచ్.ఐ.వి.లో 11వ స్థానంలో ఉందన్నారు. ఇంకా తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. ర్యాలీ కలెక్టరేట్ నుండి జిల్లా ఆసుపత్రి వరకు సాగింది.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, జాయింట్ కలెక్టర్-2 కె.నాగేశ్వరరావు ఎ.డి.ఎం అండ్ హెచ్.ఓ.డా. జె.రవికుమార్, జిల్లా కేంద్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సీతారామరాజు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు డా. వి.ఎస్.ప్రసాద్, జిల్లా మాస్ మీడియా అధికారి నాయుడు, మెప్మా పి.డి. లక్ష్మునాయుడు వివిధ కళాశాలల విద్యార్థులు, ప్రోగ్రాం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ



రోగులకు రొట్టు పంపిణీ చేస్తున్న డాక్టర్ కుమారి

అనకాపల్లి : రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా, స్థానిక ఎన్టీఆర్ ఆసుపత్రిలో లాలం కన్నాజీ ఆధ్వర్యంలో రోగులకు, పండ్లు, రొట్టేలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు, గుప్తా ప్రభాకరచౌదరీ తదితరులు పాల్గొన్నారు.

# జీవితం - ఒక గమ్యం

సమయం

జీవితం ఒక గమ్యం రా...
నడచిన కొలచి యెక్కువరా...
పరుగులు దీసే పయనంరా...
వెళ్ళిన కొలది యెంతోరా...

అడవులలో మానవులున్నా...
కొండల్లో నివసిస్తున్నా...
కాలం మానవ జీవనరా...
నడవడి మానవధర్మమురా...

బతికుంటే బలుసాకన్నారు పెద్దలు
అలగనీ...
లక్ష్య సాధన కాదంటామా?
కడలి ప్రయాణం మానేస్తామా?
గాలివోడలు వద్దంటామా?
శత్రువు నెదిరిస్తాము సరిహద్దుల్లో...

మనిషికి నడుపును జ్ఞానం రా...
మానవా.... నీ... మహనియ్యతినీ...
ఆరోగ్యం మనిషికిరా...
ముసలితనం కాదురా...
మహాభాగ్యంగా...
మోయుమురా...

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం: 9290839512

# పంచాంగం

మాసం : మార్గశిర; తిథి : చతుర్ధశి రా.12.15; భరణి ఉ.11.17; రా.వ.10.38ల 12.09

శనివారం 02-12-2017

**మేషం** : సామాజిక కార్య క్రమాల పట్ల ఆసక్తితో వ్యవహరిస్తారు. కళ, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. క్రీడలు, పోటీల్లో రాణిస్తారు. ప్రముఖులతో పరిచయాలు పెంచుకుంటారు. రాజకీయ వ్యక్తులకు చికాకులు తప్పవు. **వృషభం** : నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. స్పెక్యులేషన్ కలిసివచ్చును. మీ లక్ష్యసాధనకు ప్రముఖులు, ప్రభుత్వ అధికారుల సహకారం అందుతుంది. ఆత్మీయులతో ఉల్లాసంగా గడుపుతారు. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. అవివా హితులకు అనుకూలం. కొత్త పరిచ యాలు ఏర్పడతాయి. **మిథునం** : ఇతరులపై ఆధారపడక స్వశక్తితోనే మీ పనులు పూర్తి చేసుకోవడం శ్రేయస్కరం. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. వాహనం నడుపుతున్నపుడు ఏకాగ్రత వహించండి. ఆత్మీయులకు ఒక ముఖ్య సమాచారం అందించడం వల్ల మీ గౌరవ ప్రతిష్టలు ఇనుమడిస్తాయి. **కర్కాటకం** : వైద్య రంగంలో వారికి శ్రేయస్కరం. తలపెట్టిన పనులలో విఘ్నాలు, చీటికి మాటికి అసహనం ఎదుర్కొంటారు. విద్యార్థులలో నూతనోత్సాహం చోటు చేసు కుంటుంది. వాహన యోగం పొందు తారు. **సింహం** : ఖర్చులు అధికంగా ఉంటాయి. వృత్తి, వ్యాపారాలకు సంబంధించిన ఒక నిర్ణయం తీసుకుంటారు. ఆడిటర్లకు విశ్రాంతి లభించును. రాబడికి మించిన ఖర్చులు పెరగడంతో ఒకింత ఆందోళనకు గురవు తారు. స్త్రీలకు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు. **కన్య** : కుటుంబీకుస మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. మార్కెటింగ్ రంగాల్లో వారికి అనుకూలత. నిరుద్యోగులతు ఆశాజనకం. దైవ, శుభకార్యాల్లో చురుకుగా వ్యవహ రిస్తారు. స్త్రీలు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు. **తుల** : ప్రేమికుల మధ్య అభిప్రాయభేదాలు తలెత్తవచ్చు. వాహన చోదకులు వాహనం నడుపునపుడు మెల కువ వహించండి. ఆత్మీయులతో విందులు, పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. వస్త్ర, బంగాలు, వెండి, లోహ, రత్న వ్యాపారస్తులకు పురోభివృద్ధి. ప్రముఖుల కల యిక ప్రయోజనకరంగా ఉంటుంది. **వృశ్చికం** : స్త్రీలకు అపరిచిత వ్యక్తుల విషయంలో మెలకువ అవసకం. చేపట్టిన పనుల్లో విజయం సాధిస్తారు. ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారు లకు సంతృప్తి, పురోభివృద్ధి. భాగ స్వామి ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. వస్త్రాలు, వస్తువులు అమర్చు కుంటారు. **ధనుస్సు** : టెక్నికల్, ఎలక్ట్రానికల్ రంగా లలో బాగా అభివృద్ధి చెందు తారు. ఆత్మీయుల కోసం ధనం విరివిగా వ్యయం చేస్తారు. సన్నిహితుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. స్త్రీలకు విలువైన వస్తు వులు, ఆభరణాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లు సంతృప్తి, పురోభివృద్ధి. **మకరం** : మీ ముఖ్యుల కోసం ధనం బాగా వెచ్చించవలసి వస్తుంది. నూతన దంపతులకు ఎడబాటు తప్పదు. ఉద్యోగస్తులు శ్రమకు తగిన ఫలితం పొందుతారు. మీ సంతానం మొండి వైఖరి మిమ్ములను చికాకు పరు స్తుంది. దూరపు బంధువుల ఆరోగ్య విషయంలో ఆందోళన చెందుతారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళుకువ అవసరం.నిర్మాణ పనులలో జాప్యం, అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదా పడుట వల్ల ఆందోళనకు గురవ తారు. **కుంభం** : నిరు ద్యోగులకు సదవకాశాలు లభిస్తాయి. మీ యత్నాలకు సన్నిహితులు అన్నివిధాలా సహకారం అందిస్తారు. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్ల తీరు ఆందోళన కలిగిస్తుంది. **మీనం** : మీ సంతానం ఉన్నత విద్యావకాశాల గురించి ఆందోళన చెందుతారు. గృహంలో శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. స్త్రీలు విలువైన వస్త్రాలు, ఆభరణాలు అమర్చుకుంటారు. బంధు మిత్రుల కల యికతో నూతన ఉత్సాహం కానవస్తుంది. గృహంలో మార్పులు, మరమ్మత్తులు చేపడతారు.

కళంజయ సభ్యులకు

# స్వయం ఉపాధి శిక్షణ

సింధియా: మోడల్ బ్లౌజ్, శారీ పెయింటింగ్, ఫినాయిల్, గ్యాస్ స్టవ్ రిపేర్‌లలో కళంజియ సభ్యులకు ఈ నెల 4వ తేదీ నుంచి 6వ తేదీవరకు స్వయం ఉపాది శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కళంజయ సమాఖ్య కో-ఆర్డినేటర్ కె. మురళి శుక్రవారం తెలిపారు. పారిశ్రామిక ప్రాంతం జీవీయంసీ 49వ వార్డు చింతల్లోవలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీవీయంసీ 45,48,49 వార్డులలోని ఎకేసి కాలనీ, చింల్లోవ, ప్రకాష్‌నగర్, వెంకన్న పాలెం లోని సామాజిక భవనంలో జీవీయంసీ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) మల్కాపురం కళంజియ సమాఖ్య సహాయంతో కళంజియ సభ్యులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మోడల్ బ్లౌజ్, శారీ పెయింటింగ్, ఫినాయిల్, గ్యాస్ స్టవ్ రిపేర్‌లలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

ఉదయం 10గం. నుంచి మధ్యాహ్నం 1గం.వరకు మొదటి బ్యాచ్, రెండోవ బ్యాచ్ మధ్యాహ్నం 2గం. నుంచి 5గం. వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, బ్యాచ్‌కి 40 మంది చొప్పున శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కో-ఆర్డినేటర్ మురళి తెలిపారు.

ఈ కార్యక్రమంలో జీవీయంసీ జీవనోపాది కో-ఆర్డినేటర్ వేణుగోపాల్, వర్మ,సమాఖ్య లీడర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణ చట్ట సవరణలు చేయొద్దు

- దేవరాపల్లిలో చట్ట సవరణ పత్రం దగ్దం



దవరాపల్ల : భుమ కావాలనుకున్న చొట సేకరించు కునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం -2013 భూసేకరణ చట్టంలో మార్పులు చేర్పులు చేసిందని వ్యవసాయ కార్మిక సంఘము జిల్లా కార్యదర్శి డి .వెంకన్న అన్నారు. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేఖంగా దేవరాపల్లి లో శుక్రవారం చట్ట సవరణ బిల్లు పత్రాన్ని దగ్దం చేసారు .ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామసభల ద్వారా ప్రజల అభిప్రాయాలు తీసుకోకుండానే భూములను లాక్కొనే సర్వాధికారాలు కలెక్టరు కు కట్టబెడుతున్నారని పెర్కొన్నారు .రైతులు ,నిర్వాసితులకు కాస్తంత భరోసా కల్పిస్తున్న 2013 - భూసేకరణ చట్టానికి చంద్రబాబు సర్కార్ ప్రతిపాదించిన సవరణలు తూట్లు పొడుతున్నాయన్నారు .ఎఎ ,ర్ , పేదలకు అండగా ఉన్న అసైన్డు చట్టాన్ని టిడిపి పాలకులు యెత్తులువేస్తున్నారని అరోపించారు .దళితులు ,రైతులు భూములను బలవంతంగా లాక్కొని ప్రవేటుకు కట్టాభేటీ విధానాలను కేంద్ర ,రాష్ట్ర విడనాడాలని ,పేదలు .రైతులు .నిర్వాసితులు .ప్రజలు ,పాలకుల వినాశకర విధానాలపై ఉద్యమించాలని వెంకన్న పిలుపు నిచ్చారు .ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చెరుకు రాజు ,కేవీపీస్ జిల్లా నాయకులు కె .అప్పారావు ,య స్ .సుధాకర్ ,జె .సన్నిబాబు తదితరులు పాల్గొన్నారు .

## చురుగ్గా బడికి పోదాం సర్వే

రావికమతం : మండలంలో బడికి పోదాం సర్వే కార్యక్రమం చురుగ్గా సాగుతుంది. సర్వశిక్షాభియాన్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బడి బయట ఉన్న పిల్లలను అధికారులు గుర్తిస్తున్నారు. ఈ నెల 5వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది. మండలంలో అన్ని గ్రామాల్లోనూ సిఆర్పీలు ఐఈఆర్‌టియులు ఈ సర్వే నిర్వహించి పిల్లల వివరాలు యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు.

# ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొట్టండి

పిహెచ్‌సి డాక్టర్ సిహెచ్.కిశోర్‌కుమార్



సబ్బవరం మూడురోడ్ల కూడలిలో ఎయిడ్స్ దినోత్సవ ప్రతిజ్ఞ చేసిన డా.కిశోర్‌కుమార్

సబ్బవరం : ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొట్టండి అని పిహెచ్‌సి ప్రధాన వైద్యాధికారి సిహెచ్.కిశోర్‌కుమార్ అన్నారు. మండలంలోని ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంలో భాగంగా పిహెచ్‌సి, ఐసిటిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆరోగ్య కేంద్రం నుంచి మూడు రోడ్ల కూడలి వరకు ఏపి ఆర్ఎస్ పాఠశాల విద్యార్థులతో ఎయిడ్స్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేసి, మూడురోడ్ల కూడలిలో మానవహారంగా నిల్చొని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సిహెచ్.కిశోర్‌కుమార్ మాట్లా డుతూ ప్రతి ఒక్కరికి హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన కల్గి వుండా లన్నారు. హెచ్ఐవి వ్యాప్తికి నివారణకు అందరూ కృషి చేయాలని, ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలన్నారు. హెచ్ఐవితో జీవిస్తున్న వారి పట్ల వివక్షత చూపకుండా సేవలు అందించాలని, వారికి మనోధైర్యం కల్గించి వారికి అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి డాక్టర్లు కె.రమేష్‌కుమార్, స్పందన, ఎంపీ హెచ్ఇఓ కె.సన్యాసిరావు, ఐసిటిసి కౌన్సిలర్ ఎస్.రాజశేఖర్, టి.పార్వతి, ఏపీఆర్ ఎన్‌సిసి అధికారి రఘు, విద్యార్థులు, పిడి ఉమా మహేశ్వరరావు, సురేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# ఏరియా ఆసుపత్రికి వన్నెతెస్తున్న కంటి విభాగం

## ఆధునిక వైద్యం అందిస్తున్న డాక్టర్ డేవిడ్ వసంతకుమార్


ఆపరేషన్ చేస్తున్న దృశ్యం

నర్సీపట్నం : ఏరియా ఆసుపత్రిలో కంటి విభాగం ద్వారా మరింత వన్నె తెచ్చారు డాక్టర్ డేవిడ్ అని ఏరియా ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ సుధాశారద అన్నారు. చుట్టుపక్కల మండలాల నుండి అధిక సంఖ్య కంటి రోగులు సంఖ్య పెరిగి ఆసుపత్రికి రద్దీ పెరుగుతుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కంటి ఉచిత పరీక్షా, శస్త్ర చికిత్స వంటి కార్యక్రమాలు చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. ఆసుపత్రిలో నైపుణ్యం గల కంటి వైద్యులను ప్రభుత్వం నియమించడం పట్ల ఆమె ఆనందపడ్డారు. ప్రసవ రికార్డులో ఏరియా ఆసుపత్రికి రాష్ట్ర స్థాయిలో ప్రథమంగా ఉండగా, ప్రస్తుతం ఏరియా హాస్పటల్స్‌లో కంటి శస్త్ర చికిత్సలో కూడా రాష్ట్ర గుర్తింపు లభించనుందని ఆమె అభిప్రాయపడ్డారు. అత్యాధునిక పరికరాలు, ఆపరేషన్ థియేటర్ అందుబాటులో ఉండటం కూడా ప్రధాన కారణమన్నారు. మొదటి అంతస్థులో ఎక్కువగా కనిపించేది కంటి సంబంధిత వ్యాధిగ్రస్తులేనన్నారు.


డాక్టర్ డేవిడ్ వసంతకుమార్

ఈ సందర్భంగా కంటి విభాగ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ డేవిడ్ వసంతకుమార్ మాట్లాడుతూ నర్సీపట్నం ప్రాంతం ఏజెన్సీకి ముఖద్వారం కావడం వల్ల రోగులు ఎక్కువగా వస్తున్నారన్నారు. ఏజెన్సీ 11 మండలాలతో పాటు మైదాన ప్రాంతంలోని 11 మండలాల ప్రజలు వస్తున్నామన్నారు.

వచ్చిన ప్రతీ వారికి కంటి యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తూ చూపు జీవితాన్ని పెంచుతున్నామన్నారు. ఐదు సంవత్సరాలనుండి సమస్య ఉందని తెలీస నయం చేసుకోలేని వారే అధికంగా వస్తున్నారన్నారు.

ఆసుపత్రిలో అధికంగా రోగులు తాకిడి కంటి విభాగానికే ఉండటం గమనార్హమన్నారు.

అందరికి అత్యాధునిక వైద్యం అందించడమే ప్రధాన ధ్యేయమన్నారు. అందుకే ప్రైవేటు ప్రాక్టీస్ పెట్టలేదన్నారు.

రాష్ట్ర విద్యా శాఖామంత్రి వర్యులు గంటా శ్రీనివాసరావు జన్మదినం సందర్భంగా శుక్రవారం టీడీపీ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు మళ్ళ సురేంద్ర, విశాఖపట్నం ఎయిర్ పోర్ట్‌లో కలుసుకొని గంటా శ్రీనివాసరావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత అనకాపల్లి పట్టణంలో వెలిసియున్న శ్రీ నూకాంబిక. అమ్మవారి చిత్రపటాన్ని గంటా శ్రీనివాసరావుకి అందజేశారు. ఈ సందర్భంగా అర్బన్ జిల్లాఉపాధ్యక్షుడు మళ్ల సురేంద్ర మాట్లాడుతూ విద్యా శాఖమంత్రి గంటా చురుకైన పాత్ర పోసిస్తున్నారని, అలాగే వివిధ సేవా కార్యక్రమాలతో, ప్రజలతో మమేకంఅవుతున్నారని కొనియాడారు. భవిష్యత్తులో గంటా శ్రీనివాసరావు మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరేపు కామేష్, షియాజ్అలీ, ఆడారి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# హాస్టల్స్, పాఠశాలల వసతుల కల్పనపై ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థినులు

నర్సీపట్నం : బాలల హక్కుల ప్రజాధ్వని ఆధ్వర్యంలో నర్సీపట్నం బిసి హాస్టల్ విద్యార్థినులు పాఠశాలలు, హాస్టల్స్‌లో మౌలిక వసతులపై స్థానిక చర్చి నుండి అబీద్‌సెంటర్ కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రహరీ గోడలు, తాగునీటి సౌకర్యం, బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్లు నిర్మాణాలు, కొత్త భవనాల చేపట్టాలని ర్యాలీలో వివరించారు. బాలల హక్కుల ప్రజాధ్వని జిల్లా కార్యదర్శి గెడ్డం విజయలక్ష్మి మాట్లాడుతూ పాఠశాలల్లో, హాస్టల్స్‌లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు శ్రీనివాస్, సత్యనారాయణ పాల్గొన్నారు.

# నేడు షేక్ నాగూర్ సంస్మరణ సభ

### తాండవకు తరలిరానున్న జిల్లా సిపిఐ నాయకులు



నర్సీపట్నం : సిపిఐ జిల్లా సమితి సభ్యుడు షేక్ రజాక్ తండ్రి షేక్ నాగూర్ సంస్మరణ సభ తాండవలో శనివారం నిర్వహించనున్నట్లు రజాక్ తెలిపారు. సిపిఐ శ్రేణులంతా హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఏర్పాట్లను శుక్రవారం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ తదితరులు పర్యవేక్షించారు. నర్సీపట్నం ఆర్టీసి డిపో నాయకులు ఇతర ప్రజాసంఘాల నాయకులు భారీ సంఖ్యలో హాజరయ్యేందుకు సన్నద్ధమౌతున్నారు.

# దోమ తెరలు సద్వినియోగం చేసుకోవాలి

నాతవరం : నాతవరం మండలం గునుపూడి పిహెచ్‌సిలో శుక్రవారం దోమ తెరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న ఈ దోమ తెరల వల్ల మనకు దోమ కాటు వల్ల వచ్చే మలేరియా, చికెన్‌గున్యా, డెంగ్యూ వంటి వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవచ్చునన్నారు. ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతీ ఒక్కరూ దోమ తెరలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# మరుగుదొడ్లు నిర్మించకుంటే సంక్షేమ పథకాలు కట్

### ఇన్‌చార్జి డిపిఓ మోహనరావు

నాతవరం : మరుగుదొడ్లు నిర్మించకుంటే సంక్షేమ పథకాలు నిలిపివేస్తామని ఇన్‌చార్జి డిపిఓ మోహనరావు అన్నారు. గురువారం రాత్రి ఏపిపురం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్థులతో మాట్లాడి గ్రామంలోని సమస్యలను తెలుసుకున్నారు. ఈ మేరకు మోహనరావు మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మరుగుదొడ్ల నిర్మాణం చేయకపోతే సంక్షేమ పథకాలు రద్దు అయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ యాదగిరీశ్వరరావు, తహసీల్దార్ కనకరావు, ఆర్‌డబ్ల్యూజెఇ జయరాం, హౌసింగ్ ఎఇ సుబ్రహ్మణక్యం, ఏపిఎం మంగ, సర్పంచ్ రెడ్డి సత్యవతి గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నర్సీపట్నం : ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రస్తుతం భారతదేశంలో ఎయిడ్స్ బాధిఉలు ఎక్కువగా ఆంధ్రప్రదేశ్‌లో ఉండటం దురదృష్టకరమని, ఎక్కువగా 17 నుంచి 25 సంవత్సరాల మధ్యలోని యువతరం ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులుగా ఉండటం ఆందోళన కలిస్తుందని ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ అధికార్లు వి.చిట్టిబాబు, ఎస్.సురేష్‌బాబు అన్నారు. ప్రతీ ఒక్కరూ దీనిపై అవగాహన కలిగి ఉండి ఆరోగ్యాంధ్రప్రదేశ్‌కు దోహదం చేయాలన్నారు. అనంతరం విద్యార్థులు అయ్యన్న కాలనీ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో వసతుల కల్పన

నాతవరం : పంచాయతీలకు వచ్చే ఆర్థిక సంఘం నిధులతో అంగన్వాడీ కేంద్రాలకు వసతుల కల్పిస్తున్నామని జిల్లేడుపూడి సర్పంచ్ లాలం లోవ అన్నారు. పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలకు వంట సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు తాగునీటి సమస్య పరిష్కారానికి పంచాయతీ ద్వారా కుళాయిల ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే కేంద్రాలకు విద్యుత్ మీటరుతో పాటు ప్యాన్లు లైట్లు కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## వేరుశెనగ, అపరాల విత్తనాలు సిద్ధం

రావికమతం : మండల వ్యవసాయ కార్యాలయానికి వేరుశెనగ, మినుము, పెసర వంటి అపరాల విత్తనాలు సరఫరా అయ్యాయని వ్యవసాయాధికారి అరుణకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ రాయితీపై వీటిని అందజేస్తామన్నారు. వేరుశెనగ ఎనిమిది టన్నులు అవసరం కాగా మొదటి విడతగా నాలుగున్నర టన్నులు సరఫరా అయ్యాయన్నారు. మినుము 7 క్వింటాళ్లు, పెసర 3 క్వింటాళ్లు సిద్ధంగా ఉన్నాయన్నారు. రైతులు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జెరాక్స్ తెచ్చుకుంటే సబ్సిడి ధరలకు విక్రయించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

# రెవెన్యూ రికార్డులు సరి చేయాలి

యలమంచిలి రూరల్ : రెవెన్యూ రికార్డుల్లో తమ భూమి హక్కులకు సంబంధించిన వివరాలు తప్పుగా నమోదయ్యాయని, వాటిని సరి చేయాలని రైతులు మండల రెవెన్యూ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా ఫలితం ఉండటంలేదు. స్థానిక మండల కార్యాలయంలో తమ భూమి హక్కుల రికార్డులను సరి చేసుకునేందుకు తరలివచ్చారు. భూమి రికార్డులను ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేసే సమయంలో హడావుడిగా తప్పుల తడకతో చేయడం వల్ల మండలంలో అనేక మంది రైతుల రికార్డులు గల్లంతయ్యాయి.

రెవెన్యూ రికార్డులను అన్‌లైన్ చేసే ప్రక్రియను ప్రైవేటు సంస్థలకు అప్పగించడంతో వారికి అవగాహన లేక ఈ పరిస్థితి తలెత్తిందని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

# కిరోసిన్ సరఫరా పునరుద్ధరించాలి

కొయ్యూరు : ఏజెన్సీలో రేషన్ డిపోల ద్వారా కిరోసిన్ సరఫరాను పునరుద్ధరించాలని ఆహార సలహా సంఘం సభ్యులు కోరారు. ఏజెన్సీలో పరిస్థితులు భిన్నంగా ఉంటాయని అందువల్ల కిరోసిన్ సరఫరా చేయవలసిన అవసరం ఉందని ఎంపిపి గొలిసింగి సత్యనారాయణ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆహార సలహా సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గ్యాస్ కనెక్షన్ల పంపిణీ అస్తవ్యస్తంగా ఉందని ఆరోపించారు. తహసీల్దార్ రమాదేవి సమాధానమిస్తూ కిరోసిన్ సరఫరా గురించి ఉన్నతాధికారులకు నివేదించామని చెప్పారు. అలాగే గ్యాస్ కనెక్షన్ల పంపిణీపై సంబంధిత అధికారులతో మాట్లాడతానని తెలిపారు. చాలా కాలం తర్వాత నిర్వహించిన ఆహార సలహా సంఘం సమావేశానికి పూర్తిస్థాయిలో సభ్యులు హాజరు రాలేదు. ఎంపిపి గొలిసింగి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యులు గాడి శ్రీరామమూర్తి మాత్రమే హాజరయ్యారు. అన్ని పార్టీల నేతలు దీనిలో సభ్యులుగా ఉన్నా ఇతర పార్టీల వారికి సమాచారం చేరలేదని వారు చెప్పారు.

# ఎయిడ్స్‌పై బహిరంగంగా చర్చించండి

### ఐసిడిఎస్ సిడిపిఓ ఎం.శ్రీకళ

గొలుగొండ : ఎయిడ్స్‌పై బహిరంగంగా చర్చించినప్పుడే గ్రామాల్లో అవగాహన పెరుగుతుందని ఐసిడిఎస్ సిడిపిఓ ఎం.శ్రీకళ అన్నారు. శుక్రవారం గొలుగొండ అంగన్వాడీ రమణమ్మ కేంద్రంలో జరుగుతున్న సెక్టార్ సమావేశంలోని కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్ రహిత సమాజమే ధ్యేయంగా ప్రతీ పౌరుడు భావించాలన్నారు.

ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ ఐ.సత్యవతి, కార్యకర్తలు భవానీ, చిన్నారి, కృష్ణవేణి, సత్య తదితర్లు పాల్గొన్నారు.

## ఘనంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు ..

విశాఖపట్నం: మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను పురస్కరించుకొని 40 వ వార్డు పరిది డాక్టర్ జాకీర్ హుస్సేన్ నగర్ లో గల మజీద్ -ఈ -అల్ ఖదీర్ వద్ద జస్న్ -ఎ -మిలాదున్ నబీ సందర్బంగా శుక్రవారం ఉదయం ముస్లిం సోదరులు ప్రత్యేక నమాజులు ఆచరించారు . ఈమేరకు కోలనీలో ఉన్న మజీద్ ను విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు . వేడుకల్లో బాగంగా ముస్లింలు ఖురాన్ పఠించారు . అనంతరం చిన్నారులు నాతే కలం ల ఆలపించారు . ఈ సందర్బంగా గ్రామ అధ్యక్షులు ఉస్మాన్ అలీ మాట్లడుతూ మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకల కు సంబందించి నేడు సీరత్ కమిటి ఆధ్వర్యంలో నిర్వహించనున్న శాంతి ర్యాలీలో పాల్గొని నగరంలో పలు ప్రాంతల్లో ర్యాలీ నిర్వహించనున్నట్లు పెర్కొన్నారు . అనంతరం పాత పోస్టాపీస్ వద్ద నున్న హజ్రత్ ఇసాక్ మదీనా హోలియా దర్గా షరీఫ్ వద్ద ర్యాలీ ముగిస్తామని తెలియ జేశారు . కార్యక్రమంలో ఉర్స్ కమిటి అధ్యక్షులు అబ్దుల్లా , ఉపాధ్యక్షులు మహమ్మద్ సర్వర్ , కార్యదర్శి అన్సర్ వలి , కోశాధికారి నూరి తదితరులు పాల్గొన్నారు.

# మరుగుదొడ్లు నిర్మించాలని ప్రచారం



నర్సీపట్నం : మరుగుదొడ్ల నిర్మించాలని జిల్లా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల ఏర్పాటు చేసిన ప్రచార రథంను వేములపూడిలో ఎంపిపి సుకల రమణమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ రథం గ్రామాల్లో తిరుగుతూ బహిరంగ మలవిసర్జన వల్ల కలిగే కష్టాలను వివరిస్తుందన్నారు. మరుగుదొడ్ల నిర్మాణానికి అవగాహన కల్పిస్తుందన్నారు.

# వృద్ధులకు రొట్టెలు పంపిణీ

రోలుగుంట : అగ్రిగోల్డ్ బాధితుల కుటుంబాలకు న్యాయం చేయడానికి ముందుకు వచ్చిన డాక్టర్ సుబాస్ చందర్ గోయల్ పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని రోలుగుంట వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు రొట్టె, పళ్ళ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నర్సీపట్నం డివిజన్‌లోని అగ్రిగోల్డ్ ఏజెంట్లు మాట్లాడుతూ, జి.చానల్స్ ఎస్సెలోని చైర్మన్‌గా చేస్తున్న సుబాస్ చందర్ అగ్రిగోల్డ్ కంపెనీని టేకోవర్ చేరుకొని బాధితులకు న్యాయం చేయడానికి ముందుకు రావడం మాకు ఆనందదాయకంగా ఉందన్నారు. మళ్లీ పుట్టిన రోజుకు మాకు న్యాయం జరుగుతుందనే ఆశతో ఉన్నామన్నారు. అనంతరం వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తున్న యర్రంశెట్టి రాజారావును ఆయన భార్య కాంతమ్మను అభినందించారు.

# గుండెపోటుతో హెచ్ఎం మృతి

కొయ్యూరు : మండలంలోని వైఎన్‌పాకల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.మోహనరావు(56) గుండెపోటుతో మృతి చెందాడు. దీనికి సంబంధించి ఎంఒ బోడంనాయుడు వివరాలు ప్రకారం మండలంలో వైఎన్‌పాకల బాలికల ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎంగా నెల రోజుల క్రితం పదోన్నతిపై మోహన్‌రావు వీధుల్లో చేరారు. ఈ మేరకు కొయ్యూరులో మీటింగ్ అనంతరం జ్వరం రావడంతో సెలవుపై తన స్వగ్రామం పాడేరు మండలం నక్కల పుట్టుకి వెళ్లారు. ఈ మేరకు గుండెపోటు రావడంతో గ్రామంలోనే మృతి చెందారు. ఆయన మృతికి ఏటిడబ్ల్యూఒ శ్రీనివాసరావు, ఎంఇఒ బోడంనాయుడు, సహ ఉపాధ్యాయులు విద్యార్థులు సంతానం వ్యక్తం చేశారు.

2018 డైరీలు, క్యాలెండర్లు హోల్‌సేల్
భారతీయ స్టేషనరీ & బుక్ సెంటర్
పూర్ణామార్కెట్ కార్ పార్కింగ్ ఎదురుగా
విశాఖపట్నం 530001
98499 92338, 2561749, 2781865

**IN THE HON'BLE COURT OF THE VII ADDL DISTRICT JUDGE VISAKHAPATNAM.**
**I.A.1091/2017 IN A.S.No.102/2016**

**Between:**
**Smt.Peesa Sannayyamma ...Appellants (Defendant No-1)**
**And:**
**Sri.K.V.S.Prakasa Rao and others ...Respondents**

| S.No | Names of the Respondent with address |
|---|---|
| 1. | Sri Koppu Venkata Surya Prakasa Rao, S/o.late Hanumantha Rao, Hindu, aged 63 years, resident of door No.50-56-2, Rajendra Nagar, Visakhapatnam. |
| 2. | Sri Koppu Venkata Janardhana Rao, S/o.late Hanumantha Rao, Hindu, aged 61 years, resident of door No.11-1-21, Near Old Bus Stand, Putchala Veedhi, Vizianagaram. |
| 3. | Sri Koppu Venkata Chirajeevi Rao, S/o.late Hanumantha Rao, Hindu, aged 59 years, resident of door No.11-1-21, Near Old Bus Stand, Putchala Veedhi, Vizianagaram. |
| 4. | Sri Koppu Venkata Sudhakara Rao, S/o.late Hanumantha Rao, Hindu, aged 57 years, resident of door No.11-1-21, Near Old Bus Stand, Putchala Veedhi, Vizianagaram. |
| 5. | Sri Koppu Venkata Ramana Rao, S/o.late Hanumantha Rao, Hindu, aged 56 years, resident of door No.11-1-21, Near Old Bus Stand, Putchala Veedhi, Vizianagaram. |
| 6. | Sri Koppu Kamala, W/o.late Hanumantha Rao, Hindu, aged 80 years, resident of door No.11-1-21, Near Old Bus Stand, Putchala Veedhi, Vizianagaram. |
| 7. | Sri Koppu Guranna, S/o.late Narasinga Rao, Hindu, aged 78 years, resident of door No.11-1-21, Near Old Bus Stand, Putchala Veedhi, Vizianagaram. |
| 8. | Sri Koppu Venkata Murali Mohana Rao, S/o.late Narasinga Rao, Hindu, aged 56 years, resident of door No.11-1-21, Near Old Bus Stand, Putchala Veedhi, Vizianagaram. |
| 9. | Sri Koppu Venkata Jaganmohana Rao, S/o.late Narasinga Rao, died |
| 10. | Sri Koppu Venkata Seshagiri Rao, S/o.late Narasinga Rao, Hindu, aged 78 years, resident of door No.11-1-21, Near Old Bus Stand, Putchala Veedhi, Vizianagaram. |
| 11. | Sri Koppu Venkata Rama Rao, S/o.late Narasinga Rao, (died) |
| 12. | Sri Koppu Venkata Lakshmana Rao, S/o.late Narasinga Rao, Hindu, aged 54 years, resident of door No.11-1-212, Near Old Bus Stand, Putchala Veedhi, Vizianagaram. |
| 13. | Smt.K.V.Mahalakshmi, W/o.late Jaganmohan Rao, Hindu, aged 39 years, C/o.Koppu Guranna & Sons, Putchala Street, Near Old Bus Stand, Vizianagaram. |
| 14. | Sri.K.V.Narasinga Rao, S/o.late Jaganmohan Rao, Hindu, aged 37 years, Putchala Street, Near Old Bus Stand, Vizianagaram. |
| 15. | Sri.K.V.Vardhan, S/o.late Jaganmohan Rao, Hindu, aged 37 years, C/o.Koppu Guranna & Sons, Putchala Street, Near Old Bus Stand, Vizianagaram. |
| 16. | Smt.S.V.Swathi, W/o.Sri.Venkata Ratnam, Hindu, aged 36 years, C/o.Koppu Guranna & Sons, Putchala Street, Near Old Bus Stand, Vizianagaram. |
| 17. | Smt.K.Venkata Nani, W/o. late Venkata Ramana Rao, Hindu, aged 50 years, House Hold duties, residing at door No.11-1-21, Puthala Veedhi, Vizianagaram. |
| 18. | Sri.Koppu Venkata Hanumanth Srinivas, S/o. late K.Venkata Ramana Rao, Hindu, aged 29 years, resident of door No.11-1-21, Putchala Veedhi, Vizianagaram. |
| 19. | Smt. Koppu Venkata Vasantha Dhanalakshmi, D/o. late Venkata Ramana Rao, Hindu, aged 26 years, resident at door No.11-1-21, Putchala Street, Vizianagaram. |
| 20. | Sri.Peesa Appa Rao, S/o. late Appala Swamy, Hindu, aged 73 years, 1-166/2, Near Car Shed, Pilakavanipalem, Madhurawada, Visakhapatnam. |
| 21. | Smt.Peesa Aruna, W/o.late Rajanna, Hindu, aged 51 years, Door No.1-28, Near Car Shed, Pilakavanipalem, Madhurawada, Visakhapatnam. |

**NOTICE**

Please take notice that the above named Applicant/Petitioner has instituted the above I.A. against the respondents and the same stands posted to **7-12-2017 at 10.30 AM.** For your appearance, on that day you are personally or through advocate attend before the Honourable Court, failing which the matter will be proceed in your absence.

By Court Order

**S.NARAYANA**
**Advocate**
**Visakhapatnam-03**
**Cell Nos: 9848079684**
**9441484083**

Visakhapatnam
Date:27-11-2017

# ప్రజాపనులశాఖ ఇఇకి సత్కారం





యానాం : యానాం ప్రజాపనుల శాఖ ఇఇ ఎస్.శేఖరన్ పదోన్నతిపై బదిలీ అయిన సందర్భంగా యాదవుల ఉద్యోగుల సంఘం ఘనంగా సత్కరించింది. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక ప్రజాపనుల శాఖ కార్యాలయంలో దుశ్శాలవ, పూలమాలలు, మెమోంటాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యాదవుల ఉద్యోగుల సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### బి.వి.కె. విద్యార్థులకు హెచ్‌పిసిఎల్

## ప్రతిభా ఆధారిత స్కాలర్‌షిప్‌లు

విశాఖపట్నం : సామాజిక బాధ్యతలో భాగంగా హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ (హెచ్‌పిసిఎల్) వారు అందించే వార్షిక ఉపకారవేతనాలకు విశాఖలోని బివికె కళాశాల డిగ్రీ విద్యార్థులు భారీ సంఖ్యలో అర్హత సాధించారని కళాశాల కరస్పాండెంట్ ఆచార్య కందర్ప విశ్వనాథ్ తెలియజేశారు. కళాశాలలో మౌలిక వసతులు, ఇతర సదుపాయాల కోసం ఈ కళాశాలకు రూ. 39 లక్షలు మంజూరు చేసిందన్నారు. ఈ స్కాలర్‌షిప్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఆర్థిక సహాయానికి అదనంగా ఇతర విద్యావసరాల కోసం హెచ్‌పిసిఎల్ అందిస్తుంది. ఈ స్కాలర్‌షిప్‌లు మెరిట్ ఆధారంగా ఉంటాయన్నారు. హెచ్‌పిసిఎల్ వంటి కార్పొరేట్ దిగ్గజం ఈ కళాశాల వసతులకోసం భారీ మొత్తం కేటాయించడం ఈ కళాశాలకు ఎంతో గర్వ కారణమన్నారు.

ఈ ఆర్థిక సహకారం అందించిన హెచ్‌పిసిఎల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అర్హత సాధించిన విద్యార్థుల్ని, విజయానికి సహకరించిన అధ్యాపకుల్ని విశ్వనాథ్ ప్రత్యేకంగా అభినందించారు.

## ఎయిడ్స్ నివారణలో ప్రభుత్వాలు విఫలం

### -పద్మశ్రీ కూటికుప్పల సూర్యారావు

విశాఖపట్నం : ఎయిడ్స్ వ్యాధి నివారించడంలో ప్రభుత్వాలు విఫలం మవుతున్నాయని పద్మశ్రీ డాక్టర్ కూటికుప్పల సూర్యరావు అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ వ్యాధినివారణ దినోత్సవం పురస్కరించుకుని కూటికుప్పల సూర్యరావు ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆరని స్మశానవాటిక ప్రజా అవగాహన వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ గంటకు 12 మంది హెచ్ఐవి సోకి చనిపోతున్నారని చెప్పారు. ఇప్పటికే నాలుగు కోట్ల మంది ఈ వ్యాధిబారిన పడ్డారన్నారు. ప్రపంచంలో ఎయిడ్స్ వ్యాధిలో భారత్ మూడవ స్థానంలో ఉందన్నారు. ఈ వ్యాధి నివారణకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడంలేదన్నారు. దీని నివారణకు మందులు లేవు కాబటి అవగాహనతోనే తరిమికొట్టాలన్నారు. మందులు అందక మన దేశంలో 60 శాతం మంది చనిపోతున్నారన్నారు. రాష్ట్రంలో ఎన్‌టిఆర్ వైద్యసేవలో ఈ వ్యాధిని చేర్చాలన్నారు. అనంతరం ఆరని చితిని వెలిగించి నిరసన తెలియజేశారు. రోగులను దూరం చేయకూడదని వ్యాధిసోకిన వారికి అండగా నిలవాలని అన్నారు. మందులు వాడుతూ ఆత్మస్థైర్యం పెంచితే సాధారణ జీవితం గడపవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఒపిడిఎస్ఎస్ చైర్మన్ పి. కనకరావు, ఎయూ స్టూడెంట్ ఎఫైర్స్ అసోసియేట్ డీన్ డాక్టర్ శరన్ రాజు, ఫ్లైయింగ్ క్యాట్స్ ప్రతినిధి, సదానంద్ మోషష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 2న బాలబాడ్మింటన్ టోర్నమెంట్

యానాం : అంతర్ జిల్లా జూనియర్ బాలుర బాల్‌బాడ్మింటన్ క్లబ్ ఇన్విటేషన్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు క్లబ్ కార్యదర్శి కాపుగంటి అనురాధ ఆదర్శ శేష సుమన్, కోచ్ బొట్టా శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 2న స్థానిక జిఎంసి బాలయోగి క్రీడా మైదానంలో జరగనున్న ఈ పోటీలను పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు ముఖ్యఅతిధిగా విచ్చేసి ప్రారంభిస్తారన్నారు. యానాం బిక్కవోలు అనపర్తి, అన్నవరం నుండి 8 జట్లు ఈ పోటోలలో పాల్గొంటున్నాయన్నారు.

## పర్యాటక అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి మల్లాడి

యానాం: గౌతమి గోదావరి మద్యలో ఉన్న ఐలాండ్ భూమలలోని చేపట్టిన పర్యాటక అభివృద్ధి పనులను పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు పరిశీలించారు. శుక్రవారం ఉదయం ప్రజాపనులశాఖ అధికారులతో ఆ ప్రాంతాన్ని సందర్శించి జరుగుతున్న అభివృద్ధి పనుల తీరుతెన్నులను పరిశీలించారు. గత నాల్గు నెలలుగా జరుగుతున్న పనులు త్వరతిగతిన పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఇప్పటి వరకు గ్రానైట్ వాక్‌వే 600 మీటర్లు పూర్తి అయిందని మిగిలిన పనులను వేగవంతంచేయాలని లేనియెడలా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈయన వెంట ప్రజాపనుల శాఖ జెఇ వెంకన్నబాబు, సీగల్స్ మేనేజర్ మురళీ కాంట్రాక్టర్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు

తాళ్లరేవు : మండలంలోని తాళ్లరేవు పటవల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నీలపల్లి మొకవారిపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఏకరూపు దుస్తులు పంపిణీచేశారు. తాళ్లరేవు హైస్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ టేక్‌మూడి లక్ష్మణరావు, సర్పంచ్ వాసంసెట్టి శ్రీనివాసులు 700 మంది విద్యార్థులకు దుస్తులు పంపిణీచేశారు. పటవల హైస్కూల్‌లో 400 మంది విద్యార్థులకు అభివృద్ధి కమిటీచైర్మన్ చల్లా నరసింహరావు, ఎంపిటిసి సభ్యుడు డి. శ్రీనివాసరావులు, నీలపల్లి ప్రాథమిక పాఠశాలలో 40 మంది విద్యార్థులకు అభివృద్ధి కమిటీ చైర్మన్ గంటా గోపీ, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు వి. రెడ్డి, టి. పులిరాజులు విద్యార్థులకు దుస్తులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, తదితరుల పాల్గొన్నారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ

**- ఎయిడ్స్ రోగులను కించపరచకండి**

**- డాక్టర్ యనమధల మురళీకృష్ణ**

పెదపూడి : కాకినాడ సిటి రూరల్ మరియు పెదపూడి మండలంలో ఆయా పాఠశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీని నిర్వహించారు ఈ ర్యాలీలో భాగంగా ఎయిడ్స్ స్పెషలిస్ట్ ఫ్యామిలీ హెల్త్ సెంటర్ నిర్వాహకుడు డాక్టర్ యనమధల మురళీకృష్ణ మాట్లాడుతూ ఎయిడ్స్ రోగులకు నేను సేవచేయడం 1997 నుండి ప్రారంభించాను అప్పటి నుండి హెచ్ ఐ వి నా జీవితం అయ్యింది అదే నా సంతృప్తి,, నా గౌరవం,, నా జీవితం అంత ఎయిడ్స్ తోనే 2000 సంవత్సరం లో కాకినాడలో రోగులకు సేవలను అందించే కొరకు ఫామిలీ హెల్త్ కేర్ సెంటర్ను ఏర్పాటుచేశాను ఎయిడ్స్ అంటే బయపడేవారికి వారిలో చైతన్యం కోసం తెలుగులో సమగ్ర శాస్త్రీయ ఎయిడ్స్ పుస్తకాన్ని రాశాను, ఎవ్వరు కూడా ఎయిడ్స్ బాధితులను కించపరిచేలా మాట్లాడకూడదని, వాళ్ళను గౌరవించాలని, ఆయా పాఠశాలల విద్యార్థులుకు డాక్టర్ యనమధల మురళీకృష్ణ వివరించారు

# ఘనంగా ఎయిడ్స్ దినోత్సవం




యానాం : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని యానాంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద నిర్వహించిన ఎయిడ్స్ దినోత్సవానికి పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థులచే నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. వివిధ పాఠశాలల ఎన్‌సిసి, విద్యార్థులు పురవీధులలో నిర్వహించిన ర్యాలీ జైల్‌వీధునుండి విష్ణాలయ మీదుగా యానాం పురవీధులలో ఊరేగారు. ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొట్టేలా ప్రజలందరూ చైతన్యంతో ముందుకు సాగాలన్నారు. ప్రతిఒక్కరూ రక్షణ చర్యలు చేపట్టాలంటూ భారీ ఎత్తున నినాదాలుచేశారు. పేకార్డులు చేతబూని పురవీధులలో ఊరేగారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వర రావు, ప్రభుత్వ ఆసుపత్రి డిడి. ఎంవిఎస్ ప్రసాద్, మున్సిపల్ కమీషనర్ జి. గౌరీసరోజిని విద్యాశాఖ అధికారి కాలే శాయినాధ్, ఎన్ఎస్ఎస్ రీజినల్ కో ఆర్డినేటరల్ సిహెచ్ క్రిష్ణసుధాకర్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి గంటా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు



భీమునిపట్నం : భీమునిపట్నంలో గల ఎడ్యుకేషనల్ మంత్రి గంటా శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గంటా వస్తారని కార్యకర్తలు, నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుదామని అనుకున్నారు కానీ ఆయన రాక పోవాడంతో ఈ కార్యక్రమాన్ని మాజీ మంత్రివర్యులు ఆర్.ఎస్.డి.పి.ఎన్.రాజు, భీమిలి ఇన్ ఛార్జ్ చిక్కా.విజయబాబు, ఆద్వర్యంలో ఈ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి .ముందుగా ఎన్.టి.ఆర్.ట్రస్ట్ బ్లడ్ బ్యాంకు రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు ఇందులో సుమారు వందమంది కార్యకర్తలు రక్త దానం చేశారు, ఈ శిబిరాన్ని డాక్టర్ .రామానుంజనేయులు, ఏ.ఓ సునీత, పి.ఆర్.ఓ యోగానందం నిర్వహించారు. అనంతరం మాజీ మంత్రివర్యులు ఆర్.ఎస్.డి.పి.ఎన్.రాజు,భీమిలి ఇన్ ఛార్జ్ సి.హెచ్.విజయబాబులు, కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం క్యాంపు కార్యాలయం వద్ద బాణా సంచా కాల్చారు, ప్రభుత్వ హాస్పటల్ లో రొట్టెలు పాలు పంచారు మజ్జివలసలో అయ్యప్పలకు అన్నసమరాధాన నిర్వహించారు. ఈ కార్యక్రమంకు మాజీ ఎం.పి.పి. గాడు వెంకటప్పడు భీమిలి టి.డి.పి.టౌన్ అద్యక్షులు గంటా.నూకరాజు, సెక్రటరీ గాడు.సన్యాసి నాయుడు, పి.యోగి.ఎం.సంజీవ్ కుమార్, జి.పోలి రాజు, ఎస్.సూర్యనారాయణ , కె.కామేష్ , తగరపువలస యువనేత కొప్పల.కృష్ణ ,ఎస్.సి.సెల్. అద్యక్షులు, రవ్వ.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు. గంటా పుట్టిన రోజు సందర్భంగా ఆయన అభిమాని టి.డి.పి. కార్యకర్త సత్తరపు వాయు నంధనరావు భీమిలిలో ఉన్న అన్ని విద్యాలయములలో విద్యార్థులకు బిస్కట్లు, చాక్లెట్స్ పంపిణీ చేశారు.

# నేరస్థుల ముఠా అరెస్టు

కాకినాడ : కాకినాడ పరిసర ప్రాంతాలలో పలు చోరీలకు పాల్పడుతున్న ముఠాను అరెస్టు చేయడం జరిగిందని కాకినాడ డిఎస్పీ రవివర్మ వెల్లడించారు శుక్రవారం సర్పవరం పోలీసు స్టేషన్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాకినాడ ఏటిమొగకు చెందిన కర్రిరాజు(24) పెన్మాడి స్వామి(24) ముత్యంటి సతీష్ (19) ముఠాగా ఏర్పాడి ఒంటరిగావెళుతున్న వ్యక్తులపై దాడి చేసి మోటార్ సైకిళ్ళు ,నగదు, సెల్ ఫోన్‌లు దోచు కుంటున్నారని వెల్లడించారు.వీరివద్ద నుండి ఒక మోటార్ సైకిల్ , సెల్ ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పవరం సిఐ చైతన్య కృష్ణ,ఎస్సై సత్యనారాయణ రెడ్డిసిబ్బంది పాల్గొన్నారు.

# సత్యదేవ జూనియర్ కళాశాల నందు ఎయిడ్స్ పై అవగాహన సదస్సు




అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్దానిక శ్రీ సత్రదేవ జూనియర్ కళాశాల నందు ఎన్ యస్ యస్ మరియు ఎన్ సి సి వారి ఆద్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు ఎయిడ్స్ పై ప్రత్తిపాడు జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ కోర్డు జడ్జి శ్రావణ్ కుమార్, కత్తిపూడి రిఫరల్ ఆసుపత్రి డాక్టర్ పిల్లా.జయప్రసాద్ మరియు గ్రామ సర్పంచి రాజాల.గంగాభవానిచే అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యంగా వీరు ఎయిడ్స్ పై మాట్లాడుతూ సమాజంలో ఎయిడ్స్ పై విద్యార్థుల బాద్యత చాలా ఉందని పిల్లలకు ఎయిడ్స్ పై తల్లిదండ్రులు, అద్యాపకులు అవగాహన చేయాలని, యువతలో 15 నుండి 20 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలు ఎక్కువ అని ప్రపంచ సర్వే ప్రకారం తెలిసిందని కావున యువత చెడు అలవాట్లకు లోను కాకూడదని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డొంకాడ.గిరి, ఎన్ యస్ యస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఘంటసాల. వెంకట్, న్యాయవాది రాజాల. చిట్టిబాబు, గౌరీశంకర్, ఫెయిత్ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు కృష్ణవేణి, రిఫరల్ ఆసుపత్రి సిబ్బంది ప్రసాద్, మార్టైన్, పారా వాలంటీర్లు ఇండుగబల్లి. నూకరాజు, మణికుమార్, సత్తిబాబు, అధ్యాప కులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సభ్యులతో నాయీ బ్రాహ్మణ కమిటీ ఏర్పాటు

# బాంకు రుణాలకు సహకరించని బ్యాంకర్లపై చర్యలు



### సంయుక్త కలెక్టర్ జి. సృజన

విశాఖపట్నం : జిల్లా నాయీ బ్రాహ్మణ కమిటీ నందు అనధికార సభ్యులను ఎంపిక చేయుటకు వ్రాతపూర్వకంగా పేర్లను, నాయీ బ్రాహ్మణ కులానికి చెందిన సభ్యుల వివరాలను సమర్పించాలని జిల్లా నాయీ బ్రాహ్మణ కమిటీ చైర్‌పర్సన్, సంయుక్త కలెక్టర్ జి .సృజన కోరారు. శుక్రవారం కలక్టరేట్ నందు సంయుక్త కలక్టర్ అధ్యక్షత జిల్లా నాయీ బ్రాహ్మణ కమిటీ సమావేశం జరిగింది. నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి చేపడుతున్న కార్యక్రమాలను జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంస్థ ఇ.డి.గీతా దేవి వివరించారు. మున్సిపాలిటీలలో, వుడా, మున్సిపల్ కార్పొరేషన్లు, గ్రామపంచాయతీలలో వివిధ పథకాల క్రింది నిర్మించిన వ్యాపార సముదాయాలలో 5 శాతం షాపులను క్షౌరశాలలను ఏర్పాటుచేసుకొనుటకు లాటరీ ద్వారా కేటాయించాలని సభ్యులు కోరగా చైర్‌పర్సెన్ అంగీకరించారు. గ్రామాల్లో ఉన్న దుకాణాలను క్రమబద్ధీకరించేలా చూడాలని సభ్యులు కోరగా చైర్‌పర్సన్ సానుకూలంగా స్పందించారు. వాయీ బ్రాహ్మణ కులముల వారికి ప్రభుత్వం మంజూరు చేస్తున్న స్వయంఉపాధి పథకం రుణాల మంజూరులో బ్యాంకర్లు పూచీకత్తులు, డిపాజిట్లు చేయాలని అడిగితే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎలాంటి కొర్రీలను పెట్టకుండా రుణాలను మంజూరుచేయాలని బ్యాంకర్ల సమావేశంలో కలెక్టర్ ఆదేశించారని ఆమె తెలిపారు. వృద్ధ నాయీబ్రాహ్మణులకు 55 సంవత్సరాలకే వృద్ధాప్య పించన్లు లేదా కళాకారుల పించన్లు అందచేయాలని కోరగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామన్నారు. బ్యూటీపార్లర్ల నిర్వహణకు శిక్షణలు, బ్యాండ్ ఇతర పరికరాలతో అభ్యాసనలకు భవనాలను కేటాయించాలని సభ్యులు కోరగా పరిశీలిస్తామని చైర్‌పర్సన్ సృజన తెలిపారు.

ఈ సమావేశంలో డిఆర్‌డిఎ పిడి సత్యసాయి శ్రీనివాస్, యుసిడి ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, బిసి సంక్షేమశాఖ డిడి నాగేశ్వరరావు, నాయీ బ్రాహ్మణ సంఘ సభ్యులు హాజరైనారు.

# విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయ

## విమానాల రాకపోకలకు అంతరాయం కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలి



### - జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

విశాఖపట్నం : విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయానికి రాకపోకలు సాగించే విమానాలకు పక్షలవలనగాని, జంతువల వలనగాని ఎటువంటి అవరోదం కలగకుండా నేవీ, ఎయిర్ పోర్టు, పోర్టు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో ఎయిర్ ఫీల్డ్ ఎన్విరాన్‌మెంట్ కమిటీ సమావేశాన్ని చైర్మన్ హోదాలో నిర్వహించారు. రన్‌వే ప్రాంతంలో పక్షులు రాకుండా చెత్తకుప్పలు లేకుండా చూడాలన్నారు. విమానాశ్రయ పరిసర ప్రాంతాలలో అనధికారంగాఉన్న మాంసం దుకాణాలను తొలగించాలన్నారు. విమానాల రాకపోకలకు అంతరాయం కలిగించే పక్షలు, ఇతరాత్ర అంశాలను నిపుణులతో చర్చించి ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. రన్‌వే మీదకు జంతువులు రాకుండా నేవీ, ఎయిర్‌పోర్టు అధికారులు కలసి తనిఖీలు నిర్వహించాలన్నారు. ఎయిర్‌పోర్టు గోడ చుట్టు పెరిగిపోయిఉన్న చెట్లను ప్రోనింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు. విమానాశ్రయపు వెలుపుల డ్రైనేజ్ సిస్టంలో పూడికను తొలగించాల్సిందిగా జివిఎంసి అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో విశాఖపట్నంలో ఎయిర్ పోర్టు డైరెక్టర్ ప్రకాశ్ రెడ్డి, నేవీ తరఫున కమెడోర్ సుజిత్ రెడ్డి, విశాఖపట్నం పోర్టు ట్రస్టు ఎస్ఇ రాజు, జివిఎంసి, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# చిత్రభాను

# జవాన్ రివ్యూ

మెగా ఫ్యామిలీ నుంచి కథానాయకుడిగా ఎంట్రీ ఇచ్చినా యూత్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు సాయిధరమ్‌తేజ్. అయితే ఇటీవల కాలంలో ఆయన నటించిన తిక్క, విన్నర్, నక్షత్రం చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయాయి. ఈ నేపథ్యంలో దర్శకుడు బీవీఎస్ రవి చెప్పిన కథకు తేజూ పచ్చజెండా వూపారు. రవి గతంలో దర్శకత్వం వహించిన వాంటెడ్ కూడా ఆకట్టుకోలేకపోయింది. అయినా, రవి చెప్పిన కథపై నమ్మకంతో తన గత చిత్రాలకు పూర్తి భిన్నమైన, ఓ బాధ్యతాయుతమైన పాత్రను ఎంచుకున్నాడు సాయిధరమ్‌తేజ్. మరి వీరి కాంబినేషన్‌లో వచ్చిన జవాన్ ఎలా ఉన్నాడు? అతని లక్ష్యం ఏంటి? చివరికి దాన్ని చేరుకోగలిగాడా?

కథేంటంటే: జై (సాయిధరమ్‌తేజ్), కేశవ(ప్రసన్న) మంచి స్నేహితులు. జై నిజాయతీగా ఉంటాడు. దేశమంటే ఇష్టం. కేశవ తన స్వార్థం తాను చూసుకుంటూ ఉంటాడు. భిన్న మనస్తత్వాల వల్ల వీరిద్దరూ చిన్నప్పుడే విడిపోతారు.

జై బాగా చదువుకుని డీఆర్‌డీవోలో శాస్త్రవేత్తగా చేరాలనేది అతని ఆశయం. అందుకోసం కష్టపడుతుంటాడు. కేశవ పెద్దవాడయ్యాక మాఫియాతో చేతులు కలుపుతాడు. డీఆర్‌డీవోలో ఆక్టోపస్ మిసైల్ తయారవుతుంది.

దాన్ని కాజేసి విదేశాలకు అమ్మేయాలని చూస్తుంటాడు కేశవ. ఆ ప్రయత్నాన్ని జై ఎలా తిప్పి కొట్టాడు? కేశవను ఎలా అడ్డుకున్నాడన్నదే జవాన్ కథ.

ఎలా ఉందంటే: ఇద్దరు బలమైన, తెలివె%న వాళ్ల మధ్య సాగే మైండ్ గేమ్ కాన్సెప్ట్ ఇది. ఒకరికి దేశభక్తి ఉంటే.. ఇంకొకరు తన స్వార్థం కోసం దేశానికి ద్రోహం చేయాలని చూసే వ్యక్తి. ఇది ఒక స్క్రీన్‌ప్లే బేస్డ్ కథ. ఒకరిపై ఒకరు వేసుకునే ఎత్తులు.. పై ఎత్తులు ఆసక్తికరంగా ఉంటాయి. ప్రతినాయకుడు ఎప్పుడె%తే బలవంతుడవుతాడో అప్పుడే కథానాయకుడిని ఇంకా బలంగా చూపించే అవకాశం ఉంటుంది. ఈ కథలో ఆ అవకాశం దక్కింది. హీరో-విలన్ల మధ్య జరిగే సన్నివేశాలు ఈ కథకు బలం. వాటిని దర్శకుడు చక్కగా రాసుకొన్నాడు. ఆక్టోపస్ మిసైల్ ప్రతినాయకుడికి దక్కకుండా కథానాయకుడు చేసే ప్రయత్నాలు, తన కుటుంబాన్ని కాపాడుకోవడానికి చేసే పోరాటం ఆకట్టుకుంటాయి. ద్వితీయార్ధం మొత్తం హీరో-విలన్ల మధ్యే సాగుతుంది. సాధారణంగా కథానాయకుడు.. ప్రతినాయకుడి ఇంట్లోకి వెళ్లి అక్కడి నుంచి కథను నడిపిస్తుంటాడు. కానీ, అందుకు భిన్నంగా ఇందులో కథానాయకుడి ఇంట్లోకి ప్రతినాయకుడు వచ్చి చేరతాడు. శత్రువు ఇంట్లో ఉన్నా సరే అతని గురించి తెలుసుకోవడానికి పోరాడుతుంటాడు కథానాయకుడు. వాటికి సంబంధించిన సన్నివేశాల్లో లాజిక్ ఎక్కడా మిస్ కాకుండా దర్శకుడు బీవీఎస్ రవి రాసుకోగలిగాడు.

హీరోకు విలన్ ఎప్పుడు దొరుకుతాడన్న ఆసక్తి కలిగించాడు. అయితే ప్రధాన కథకు హీరో ప్రేమ కథ బ్రేక్‌లు వేస్తుంటుంది. పాటల పరిస్థితీ అంతే. సరదాగా నవ్వుకోవడానికి ఒక్క సన్నివేశం కూడా లేదే అనిపిస్తుంది. విశ్రాంతి ముందు ఘట్టం, విలన్‌ను హీరో పట్టుకునే యత్నాలు దర్శకుడి ప్రతిభకు అద్దం పడతాయి. అయితే ఆక్టోపస్ మిసైల్, ప్రాజెక్టు 3 తదితర వ్యవహారాలు సామాన్య ప్రేక్షకుడికి కొంచెం అర్థం కాకపోవచ్చు. పతాక సన్నివేశాలు ఇంకాస్త ఇంటెలిజెంట్‌గా తీర్చిదిద్ది ఉంటే బాగుండేది.

ఎవరెలా చేశారంటే: ఇప్పటివరకూ సరదా సరదాగా, అల్లరి అబ్బాయి పాత్రల్లో నటించిన సాయిధరమ్‌తేజ్ తొలిసారి ఓ బాధ్యతాయుతమైన పాత్రలో కనిపించాడు. అతని లుక్, డె%లాగ్ డెలివరీలో మార్పు కనిపించింది. తనదైన హుషారు తగ్గినప్పటికీ సెటిల్డ్ పెర్ఫామెన్స్ చేయగలిగాడు.

గెలుపు, ఓటమి గురించి చెప్పే సందర్భంలో సాయి నటన బాగుంది. మెహరీన్ పాత్ర కేవలం గ్లామర్‌కే పరిమితమైంది. చాలా బొద్దుగా కనిపించింది. ప్రసన్నది కచ్చితంగా ఆకట్టుకునే పాత్ర. ధ్రువలో అరవిందస్వామి పాత్రను ఎలా గుర్తుంచుకున్నారో ఇందులో ప్రసన్న పాత్రను అలాగే గుర్తుంచుకుంటారు.

తెలుగులో అతనికి అవకాశాలు పెరుగుతాయి. హీరో-విలన్ల మధ్య నడిచే డ్రామా కావడంతో మిగిలిన ప్రాతలకు అంత ప్రాధాన్యం లేదు.

సాంకేతికంగా: తమన్ పాటల్లో బుగ్గంచున శ్రావ్యంగా వినిపించింది. యాక్షన్ సన్నివేశాల్లో నేపథ్య సంగీతం బాగుంది. వాటిల్లో కూడా దర్శకుడు బీవీఎస్ రవి తన ఇంటెలిజెన్స్‌ను చూపించడానికి ప్రయత్నించాడు. స్క్రీన్‌ప్లే ప్రధానమైన కథ ఇది.



మైండ్‌గేమ్‌కు సంబంధించిన సన్నివేశాలను బాగా రాసుకోగలిగాడు. మరీ ముఖ్యంగా డైలాగ్స్ ఆకట్టుకుంటాయి. దేశభక్తికి సంబంధించిన సంభాషణలు అలరిస్తాయి. కె.వి.గుహన్ కెమెరా, నిర్మాణ విలువలు బాగున్నాయి.

## విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి

### పాఠశాల వ్యవస్థాపకులు, ప్రిన్సిపాల్ ఆనంద్

### ఘనంగా ది ప్రెసిడెన్షియల్ స్కూల్ వార్షికోత్సవం

విశాఖపట్నం : విద్యార్థుల ఉత్తమ భవితను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని, ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు విద్యార్థులు చక్కగా విని అవగాహన పెంచుకోవాలని ది ప్రెసిడెన్షియల్ స్కూల్ వ్యవస్థాపకుడు, ప్రిన్సిపాల్ ఆనంద్ పేర్కొన్నారు. స్థానిక వుడా చిల్డ్రన్ థియేటర్‌లో జరిగిన పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.


ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ విద్యార్థులు తమలోని ఆత్మశక్తిని పెంచుకుని విజయాన్ని సాధించాలని పిల్లలకు పిలుపునిచ్చారు. ఈ వేడుకలను డాక్టర్ ముఖర్జీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ లవ్‌డేల్ స్కూల్ విద్యార్థులు తాము చదువుకున్న చదువుకు సార్థకత పెంపొందింపజేయాలని సూచించారు. పిల్లలలో దాగివున్న శక్తిని వెలికి తీసి వారిలోని సృజనాత్మకతను వెలుగులోకి తేవాలని కోరారు. ఇందుకు ప్రతీ విద్యార్థికి పాఠశాల ఒక చక్కటి వేదికగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గురువంశీ, హాన్సిక, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితులను మభ్యపెడుతున్న స్థానిక ఎమ్ఎల్ఏ

అచ్యుతాపురం: నిర్వాసితుల సమస్యలను స్థానిక ఎమ్ఎల్ఏ మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని స్థానిక సిపిఎమ్ మండల కమిటీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. శుక్రవారం స్థానిక సిపిఎమ్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఎమ్ సీనియర్ నాయకులు బుద్దా రాంగారావు మాట్లాడుతూ 2013 భూసేకరణ చట్ట ప్రకారం ఉపాది కల్పించాలనే ఉన్నా కనీసం నిర్వాసితులను నమోదు చేయలేదన్నారు. నిర్వాసితులకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి 10 సంవత్సరాలు దాటినా నేటి వరకూ ఉపాది కల్పించకపోవడం అన్యాయమన్నారు. సెజ్ కోలనీ నిర్వాసిత కోలనీ ప్రక్కనే ఉన్నా పరిశ్రమల కాలుస్యంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే పూడిమడక పేరు చెబితే సెజ్‌లో యువతకు ఉపాది కల్పించటంలేదని ఆవేదన వ్యక్తంచేసారు. ఎన్ఎఒబిలో సమస్యలపై ఆందోళన చేసినప్పుడు 30 రోజుల్లో పరిస్కరిస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు కాలేదన్నారు.

అదికారంలో ఉన్న ఎమ్ఎల్ఏ నిర్వాసితులకు సెజ్‌లో గల పరిశ్రమల్లో ఉపాది కల్పించాలి. అంతేగాని ప్రజలను మభ్యపెట్టే పద్దతి మానుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎమ్ నాయకులు రొంగలిరాము, కర్రి అప్పారావు, కె.సోమునాయుడు పాల్గొన్నారు.

## నా దగ్గర క్రెడిట్ కార్డు లేదు : ముకేశ్ అంబానీ




న్యూఢిల్లీ : తన దగ్గర క్రెడిట్ కార్డు లేదని, తానెప్పుడూ నగదును కూడా తన వెంట తీసుకువెళ్లను అని రిలయన్స్ సంస్థ చైర్మన్ ముకేశ్ అంబానీ అన్నారు. ఇవాళ ఢిల్లీలో జరిగిన ఓ సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. డబ్బు గురించి తన ఉద్దేశాన్ని చెప్పమని అడగ్గా ఆయన ఈ సమాధానం ఇచ్చారు. తాను డబ్బు గురించి ఎక్కువగా ఆలోచించను అని తెలిపారు. తన చుట్టూ ఉన్నవాళ్లే తన డబ్బులు చెల్లిస్తుంటారని ముకేశ్ తెలిపారు. వ్యాపారంలో ఉన్నప్పుడు లాభాలు, నష్టాలు ఉంటాయని, మా లాభనష్టాలను ప్రభుత్వాలు నిర్ణయించలేవని, మావల్ల దేశం ముందుకు వెళ్తుందా, కస్టమర్ ఏదైనా లాభపడ్డాడా అన్న ఆలోచనే తమకు ఉంటుందని ముకేశ్ చెప్పారు. వినియోగదారుడు లాభపడినప్పుడే దేశం ముందుకు వెళ్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని ఆయన ఇన్వెస్టర్లకు ఆహ్వానం పలికారు.

## ఘనంగా గంటా జన్మదిన వేడుకలు



అనకాపల్లి : కశింకోట మండలంలో తాళ్లపాలెం గ్రామంలో మంత్రి గంటా శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మంత్రి గంటా ఓటమి ఎరుగని నాయకుడని, ఆయన ఎక్కడ పోటీ చేసినా విజయం సాదిస్తున్నారన్నారు. ప్రజా క్షేత్రంలో ఎదురులేని ఏకైక నేత గంటా శ్రీనివాసరావు అని, ఆయన ఒక్కసారి అభిమానులుగా మారితే, ఎప్పటికీ ఆ అభిమానం, మారదని, జిల్లాపరిషత్ సభ్యురాలు, మలసాల ధనమ్మ అన్నారు. శుక్రవరాం తాళ్లపాలెంలో ఏర్పాటు చేసిన గంటా జన్మదినోత్సవ సభలో ఆవిడ మాట్లాడారు. గంటా శ్రీనివాసరావు, సమకాలిన రాజకీయాలలో అజాత శత్రువుగా రాజకీయాలను నడపడటం కొమ్ములు తిరిగిన నాయకులకే సాధ్యం కాదని, గంటా శ్రీనివాసరావు మాత్రం, ప్రత్యర్ధిని విమర్శించకుండా ప్రజల అభిమానాన్ని పొందటంలో ఆయనను, మించిన వారు, లేరని, ఆమె కొనియాడారు. అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాయల మురళీధరరావు మాట్లాడుతూ నాయకుడు అంటే, నాయకత్వం వహించడం ఒక్కటే కాకుండా, కింది స్థాయి కార్యకర్తలను కూడా, నాయకులుగా, తీర్చిదిద్దిన వాడే, మహా నాయకుడు అవుతాడని, అటువంటి సుగుణాలన్నీ, గంటా శ్రీనివాసరావులో తొనికిసలాడుతున్నాయని, ఆయన అన్నారు. అంతేకాకుండా, ఎంత గొప్ప స్థాయి పదవిలో ఉన్నా, ప్రజలందరికీ, అందుబాటులో ఉంటూ ఏ మాత్రం, దర్పం, ప్రదర్శించని నిగర్విగా, పేరుతెచ్చుకున్నారన్నారు. కాబట్టే, ఎక్కడ ఎప్పుడు ప్రజా తీర్పు కోరిన, మరో మాట లేకుండా, ఖచ్చితంగా గెలిచి తీరుతున్నారని, ఇటువంటి నాయకుడు సేవను జిల్లాకే కాకుండా, రాష్ట్ర కేంద్ర స్థాయిలో విస్తృతంగా అందించాలని, కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ధనమ్మ, డాక్టర్ సత్యవతి కేక్ కట్ చేసి గంటా శ్రీనివాసరావుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేగి గోపికృష్ణ, శిదిరెడ్డి శ్రీనివాసరావు, ఉగ్గిన రమణమూర్తి, మలసాల రమణారావు, మలసాల కుమార్‌రాజా, బాబరు, బండారు రామారావు, గొంతిన శ్రీనివాసరావు, కలగా సోమేశ్వరరావు, డాక్టర్ విష్ణుమూర్తి, డాక్టర్ నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

## అధినేత్రి రాకపోయినా ఆదరించారు

న్యూఢిల్లీ : ఉత్తర ప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ పుంజుకుంటున్న ఛాయలు కనిపించాయి. మాయావతి నేతృత్వంలోని బీఎస్పీ అలీగఢ్ నగర పాలక సంస్థను గెలుచుకుంది, మీరట్ నగర పాలక సంస్థలో ఆధిక్యంలో ఉంది. మరో విశేషం ఏమిటంటే బీఎస్పీ ప్రచారం నిరాడంబరంగా జరిగింది. ఆ పార్టీ అధినేత్రి మాయావతి ఈ ఎన్నికల ప్రచారంలో దాదాపుగా కనిపించలేదు. అయినప్పటికీ పశ్చిమ ఉత్తర ప్రదేశ్, బుందేల్‌ఖండ్ ప్రాంతాల్లో దళితులు అధికంగా ఉన్న చోట్ల ఆ పార్టీకి గట్టి మద్దతు లభించింది. దళితులు-ముస్లింల ఓటు బ్యాంకు బీఎస్పీకి లాభం చేకూర్చినట్లుగా కనిపిస్తోంది.

నవంబరు 22, 26, 29 తేదీల్లో మూడు దశల్లో ఈ ఎన్నికలు జరిగాయి. 16 నగర పాలక సంస్థలు, 198 నగర పాలిక పరిషత్తులు, 438 నగర పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. మొత్తం 652 స్థానిక సంస్థలకు జరిగిన ఎన్నికల్లో బీజేపీ 339, కాంగ్రెస్ 19, ఎస్పీ 81, బీఎస్పీ 116 సంస్థల్లో ఆధిక్యంలో ఉన్నాయి.

## 26 కిలోల బంగారం పట్టివేత

ఇంఫాల్ : భారీ ఎత్తున బంగారాన్ని అక్రమంగా తరలిస్తున్న ఓ వ్యక్తిని భారత సరిహద్దు ప్రాంతంలో కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. పోలీసుల కళ్లుగప్పి మొత్తం 26కిలోల బరువున్న 158 బంగారు కడ్డీలను వ్యానులో తరలిస్తుండగా కస్టమ్స్ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. పట్టుబడిన బంగారం విలువ రూ.7 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు.

స్మగ్లింగ్‌కు పాల్పడిన వ్యక్తిని మణిపుర్‌లోని తోబుల్ జిల్లాలో లిలాంగ్ కలేకాంగ్ ప్రాంతానికి చెందిన మహ్మద్ డక్రుద్దిన్గా గుర్తించారు.

కుదెంగ్‌తాబిలోని పోలీస్ చెక్ పోస్ట్‌లు, అసోం రైఫిల్స్ పోస్ట్‌లను దాటి వెళుతున్న వ్యానును ఇంటెలిజెన్స్ సమాచారం మేరకు లోక్‌చావో నది సమీపంలో పట్టుకుని మహ్మద్ డక్రుద్దిన్‌ను అరెస్ట్ చేశారు.




## ఇదంతా మోదీ ఘనత : యోగి ఆదిత్యనాథ్

లక్నో : ఉత్తర ప్రదేశ్ స్థానిక సంస్థల్లో బీజేపీ విజయానికి కారణం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీయేనని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ చెప్పారు. మొత్తం 652 స్థానిక సంస్థలకు జరిగిన ఎన్నికల్లో 339 చోట్ల ఆధిక్యంలో దూసుకుపోతున్న తరుణంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ ఎన్నికలు తమ బాధ్యతను మరింత పెంచాయన్నారు. ఇవి అందరి కళ్ళూ తెరిపించే ఎన్నికలని, వీటిని గుజరాత్ ఎన్నికలతో జత చేసి చూసేవాళ్ళ కళ్ళను కూడా తెరిపించేవని చెప్పారు. ప్రజలు తమ పార్టీపై పెట్టుకున్న నమ్మకాన్ని తెలిపారన్నారు. తాము చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందని చెప్పారు. ప్రజలు తమకు చరిత్రాత్మక విజయం కట్టబెట్టారన్నారు. కాంగ్రెస్ ఉత్తర ప్రదేశ్ నుంచి తుడిచిపెట్టుకుపోయిందని, ఈ ఘనత బీజేపీ కార్యకర్తలకే దక్కుతుందని చెప్పారు.

## బీఎస్ఎఫ్ దళానికి ప్రధాని మోదీ శుభాకాంక్షలు

న్యూఢిల్లీ: భారత సరిహద్దు భద్రతాదళం (బీఎస్ఎఫ్)కి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం బీఎస్ఎఫ్ రైజింగ్ డే సందర్భంగా ఆయన ట్విటర్ వేదికగా సైనికులకు, వారి కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. పౌరుషానికి ప్రతీకగా నిలుస్తూ.. దేశం కోసం వంకపెట్టలేని విధంగా బీఎస్ఎఫ్ సేవలు అందిస్తోందని ప్రధాని కొనియాడారు.

# ఘనంగా మంత్రి గంటా జన్మదిన వేడుకలు

## అభిమానులు, కార్యకర్తలు, స్నేహితులు, కుటుంబ సభ్యుల మధ్య ఆనందోత్సాహాలు

## పార్టీలకతీతంగా హాజరైన ప్రముఖులు, వ్యాపారవేత్తలు







విశాఖపట్నంః ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల మరియు ఉన్నత విద్యా శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు జన్మదిన వేడుకల సందర్భంగా గత వారం రోజుల నుండి జిల్లాలోని వివిధ ప్రాంతాలలో గంటా అభిమానులు, టిడిపి కార్యకర్తలు రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు, భారీ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం తన నివాసంలో జన్మదిన వేడుకలను అభిమానులు, కార్యకర్తలు, స్నేహితులు, కుటుంబ సభ్యుల మధ్య ఆనందోత్సాహాలతో కనుల పండువగా జరిగాయి. స్నేహితులు, అభిమానులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్‌ను తన కుటుంబ సభ్యులతో కలిసి కట్‌చేసి సరదాగా జన్మదినోత్సవ వేడుకలను ప్రారంభించారు. విశాఖ రాజకీయాలలో తనదైన ముద్ర వేసుకుని రాష్ట్ర రాజకీయాలలో సైతం ప్రత్యేక గుర్తింపును పొందిన రాజకీయ అజాత శత్రువు గంటా శ్రీనివాసరావు. విశాఖ మహా నగరంలో చిరుద్యోగిగా ఉంటూ క్రమేపీ వ్యాపారవేత్తగా, రాజకీయవేత్తగా అంచెలంచెలుగా ఎదుగుతూ తన రాజకీయ మహా ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు మంత్రి గంటా. అనంతరం సింహాచలం దేవస్థానంలో వెలసిన లక్ష్మీ నృసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనాన్ని పొందారు. ఈ సందర్భంగా మంత్రి గంటా మాట్లాడుతూ రాజకీయ నాయకునిగా ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తున్నామని, అయిననూ ఇంకా ఏదైనా చేయాలనే తపనతోనే తాను రాజకీయాలలో కొనసాగుతున్నాన, ముున్ముందు ఇదే ప్రజాభిమానంతో ప్రజలకు మరింత సేవ చేసే భాగ్యాన్ని ఆ భగవంతుడు తనకు కల్పించాలని కోరుకున్నానన్నారు.







### కంకటాల ఎక్స్‌క్లూజివ్ వస్త్రప్రపంచం ప్రారంభం



నగరంలోని ప్రముఖ వస్త్ర వ్యాపార సంస్థ కంకటాల వారి నూతన బ్రాంచిగా ఎంవిపి డబుల్ రోడ్డులో కంకటాల ఎక్స్‌క్లూజివ్ వస్త్రప్రపంచాన్ని మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంకటాల అధినేత మల్లిక్, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, సీఎంఆర్ సంస్థల అధినేత మావూరి వెంకట రమణ మరియు పలువురు వ్యాపారవేత్తలు పాల్గొని కంకటాల మల్లిక్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# న్యూఢిల్లీలో నేవీడే పత్రికా సదస్సు



న్యూఢిల్లీ : నేవీడేను పురస్కరించుకుని న్యూఢిల్లీలో నేవీ డే పత్రికా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు నావికా సిబ్బంది చీఫ్ అడ్మిరల్ సునీల్ లాంబా ముఖ్య అతిధిగా వ్యవహరించారు. సదస్సులో ప్రారంభం సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత నౌకాదళం ఎప్పటికప్పుడు తమ సేవలకు సాంకేతికను జోడించి దేశ రక్షణలో ముఖ్య భూమికను పోషిస్తోందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన 2017 భారత నావికాదళం నిర్వహించిన పలు మ్యారీటైం విన్యాసాలు మరియు అనేక కార్యక్రమాలను గుర్తు చేశారు. స్వదేశీ సాంకేతికతతో స్వయంగా యుద్ధ నౌకలు, సబ్‌మెరైన్లకు తయారు చేసేందుకు భారత నావికాదళం పెద్ద పీట వేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నావికాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ నష్టాల్లో 33వేల దిగువకు సెన్సెక్స్

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాల్లో ముగిశాయి. ఆరంభంలో కోలుకున్నా.. మిడ్ సెషన్‌లో ఇన్వెస్టర్ కొనుగోళ్ల జోరందుకోవడంతో వరుసగా నాలుగవ రోజు కీలక సూచీలు పతనం దిశగా పయనించాయి. సెన్సెక్స్ 316 పాయింట్ల నష్టంతో 32,832వద్ద, నిఫ్టీ 105పాయింట్లు క్షీణించి 10,121వద్ద ముగిసాయి. రెండూ కీలక మద్దతుస్థాయిలకు దిగువన ముగిశాయి. ప్రధానంగా సెన్సెక్స్ 33వేలకు దిగువన క్లోజ్ అయింది. ఐటీ, మెటల్, ఫార్మా, పీఎస్‌యూ బ్యాంక్స్, రియల్టీ నష్టాలు మార్కెట్లను ప్రభావితం చేశాయి.

# డిసెంబర్ 3నుంచి వైకాపా శిక్షణా తరగతులు

- బూత్ కమిటీ కన్వీనర్స్ పూర్తి అవగాహన కలిగి ఉండాలి
- క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతమే లక్ష్యం
- వైకాపా నగర అధ్యక్షుడు డాక్టర్ మళ్ల విజయప్రసాద్



విశాఖపట్నం : డిశంబర్ 3 వ తేదీ నుండి 9 వ తేదీ వరకు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ కన్వీనర్‌లకు శిక్షణా తరగతులను అధిష్టానం ఆదేశాల మేరకు విశాఖ పార్లమెంట్, అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో ఉన్నటువంటి అన్ని నియోజకవర్గాలలో అన్ని బూత్ కమిటీ కన్వీనర్లకు శిక్షణా తరగతులను నిర్వహించనున్నట్లు నగర అధ్యక్షుడు డాక్టర్ మళ్ళ విజయ ప్రసాద్ తెలియజేశారు. శుక్రవారం స్థానిక హొటల్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయి నుండి అన్ని నియోజకవర్గాలలో పార్టీ విధివిధానాలు ప్రతిష్ట పరిచేందుకే బూత్ కమిటీ కన్వీనర్లకు శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. విశాఖ, అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు తైనాల విజయ్ కుమార్, గుడివాడ అమర్‌నాథ్‌లు శిక్షణా తరగతుల షెడ్యూలు వివరించారు.

ఈ శిక్షణా తరగతులు రెండు బ్లాకుల్లో నిర్వహిస్తారని రోజుకు రెండు నియోజక వర్గాల చొప్పున ఏడు రోజుల్లో 14 నియోజక వర్గాలు బూత్ కమిటీ కన్వీనర్‌లకు శిక్షణ పూర్తి అవుతుందన్నారు.

**మొదటి రోజు గాజువాక, నర్సీపట్నం,**
**రెండవ రోజు ఎస్ కోట, పెందుర్తి,**
**మూడవ రోజు భీమిలి, మాడుగుల,**
**నాల్గవ రోజు విశాఖ దక్షిణం, చోడవరం,**
**ఐదవ రోజు విశాఖ ఉత్తరం, పాయకరావుపేట,**
**ఆరవ రోజు విశాఖ పశ్చిమం, యలమంచిలి,**
**ఏడవ రోజు విశాఖ తూర్పు, అనకాపల్లి నియోజక వర్గాలలో శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు.**

ఈ శిక్షణా శిబిరాలకు రాష్ట్ర ముఖ్య నాయకులు విజయ సాయి రెడ్డి, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, బొత్స సత్యన్నారాయణ, ధర్మాన ప్రసాదరావు తదితరులు హాజరవుతారని తెలిపారు. సమావేశంలో సమన్వయ కర్తలు సనపల చంద్ర మౌళి, కోలా గురువులు, నాగిరెడ్డి, నాయుడు బాబు, సత్తి రామకృష్ణా రెడ్డి, ఉషా కిరణ్, ఫారుకీ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్‌వ్యాధి నివారణకు అవగాహనే మందు

## జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్




విశాఖపట్నం : ఎయిడ్స్ వ్యాధి నివారించుటకు ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా స్థానిక జివిఎంసి వద్ద గల గాంధీ విగ్రహం నుండి శిరిపురం అంబేద్కర్ హాలు వరకు నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పూర్తి స్థాయిలో హెచ్ఐవి వ్యాది తగ్గించేందుకు చ్యలు తీసుకోవాలని వైద్యులకు తెలిపారు. ఎయిడ్స్ వ్యాధి నిర్మూలించడానికి ఎన్‌జిఓల సహకారంతో గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతీ వంద మందికి పరీక్ష చేస్తే ఇద్దరికి వ్యాధి ఉన్నట్లు గా తెలుసుకుని దానిని జీరో చెయ్యాలని తెలిపారు. హెచ్ఐవి సోకిన వారికి ఎటువంటి వివక్ష లేకుండా సామూహికంగా కలుపుకుని పోవడం అనేది ప్రధాన అంశంగా పెట్టుకుని అన్ని రకాల ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వేతర సంస్థలు, స్వచ్ఛంద కార్యకర్తలు సంయుక్తంగా కృషి చెయ్యాలని అన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్‌తో జీవిస్తున్న వారికి ఎన్టీఆర్ భరోసా ద్వారా జిల్లాలో 4371 మందికి ఉచితంగా పింఛన్ల పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

ఈ ర్యాలీలో జాయింట్ కలెక్టర్-2 డాక్టర్ సిరి, జెడ్‌పి సిఇఓ జయప్రకాష్ నారాయణ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఆర్. రమేష్, డిటిసిఓ వెంకటేశ్వరరావు, డిఐఓ డాక్టర్ జీవన్ రాణి, డిసిఎం సైలజ, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్., నర్సింగ్ కాలేజీ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు అంతకుముందు "ఆరోగ్య హక్కు నా ఆరోగ్యం నా హక్కు" అనే నినాదంతో ర్యాలీని నిర్వహించారు.








VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com